VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

6 పేజీలు ₹ న్యూస్‌పేపర్ రిజిస్టర్డు నెం 203 A

విశాలాంధ్ర

విజయవాడ | 25-4-1963 • గురువారం | సంపుటి 13 సంచిక 30

విశాలాంధ్ర పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28 00 ..	30 00
ఆరు మాసాలు ...	14 00 ..	15 00
మూడు మాసాలు ..	7 00 ...	7 75
ఒక మాసం ...	2 40 ..	2 60

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్సిన్ అమోఘ ఔషధము!!! వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమరజ్యోతి ప్రొడక్ట్స్ మాధాపురం కర్నూలు జిల్లా

హిందీ మాతృభాష కనివారికిచ్చిన హామీలను బిల్లులో చేర్చాలి

అధికార భాషాబిల్లును బలపరుస్తూ లోక్‌సభలో శ్రీ హీరేన్ ముఖర్జీ ప్రసంగం

ఉద్యోగాలవిషయంలో భారతీయభాషలన్నీ పరీక్షా భాషలుగా ఉండాలని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

అధికార భాషా సమస్యపై హిందీయేతర ప్రాంతాలవారి భయసందేహాలను నివారించేందుకు దేశవ్యవహారాల మంత్రి ఇచ్చిన హామీలను బిల్లులో పొందుపరచాలని కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు ప్రొఫెసర్ హీరేన్‌ముఖర్జీ అధికార భాషల బిల్లుపై చర్చ ప్రారంభిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

బిల్లును కమ్యూనిస్టుపార్టీ స్థూలంగా సమర్థిస్తున్నదని శ్రీ హీరేన్ ముఖర్జీ అన్నారు.

అయితే బిల్లు ఆమోదయోగ్యంగా ప్రజాదరణకు ఆమోదయోగ్యమైనదిగా "మార్చవలసి" చేశారు.

బిల్లును ప్రవేశపెడుతూ దేశవ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడిన వెంటనే కమ్యూనిస్టుపక్ష ఉపనాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ, ఇంగ్లీషుకు దేశమ్మీద ఆధిపత్యత అలాగే కొనసాగనియకూడదన్నారు. దేశ అధికార భాషగా హిందీని ఇంతకు ముందే ఆమోదించడమైంది. అయితే హిందీతోపాటు ఇతర జాతీయ భాషలుకూడా తమ సముచిత స్థానాన్ని పొందేందుకు వాటికి ప్రభుత్వం తోడ్పడవలసి వుందని శ్రీ ముఖర్జీ అన్నారు.

హిందీయేతర రాష్ట్రాల ప్రజల భయ సందేహాలను నివారించేందుకు దేశ వ్యవహారాల మంత్రి యిచ్చిన హామీలను బిల్లులో పొందుపరచాలని ఆయన వక్కాణించారు.

ఇంగ్లీషును మనం తప్పక వినియోగించుకోవలసిందే. అయితే దానికి ప్రస్తుతమున్న ఆధిపత్యతను మాత్రం శాశ్వతంగా కొనసాగనీయరాదు.

ప్రభుత్వ ఉద్యోగాలకు రిక్రూట్ చేసేవిషయంలో హిందీకరణేతర జాతీయ భాషలను పరీక్ష భాషలుగా అంగీకరించాలని ఆయన కోరారు.

సేట్ గోవిందదాస్ (కాంగ్రెసు-మధ్యప్రదేశ్) మాట్లాడుతూ ఈబిల్లును తాను వ్యతిరేకించ తున్నానన్నారు. ప్రధాన మంత్రిపట్ల, దేశవ్యవహారాల మంత్రిపట్ల తనకు చాలా గౌరవం వుందనీ, వారితో తనకు దీర్ఘకాల సంబంధాలున్నాయనీ, అయినప్పటికీ తన విద్యుక్తధర్మాన్ని నిర్వహించేందుకు బాధతోనే ఈ బిల్లునువ్యతిరేకించవలసి వస్తున్నదన్నారు.

భారత అధికార భాషగా ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెడితేకాని దేశఐక్యతను పటిష్టపరచడంగాని, సోషలిస్టు ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందడంగాని సాధ్యం కాజాలదని తాను విశ్వసించ తున్నట్లు ఆయన చెప్పారు.

ఇంగ్లీషువలన స్వాతంత్ర్యోద్యమకాలం గలవారు మాత్రమే హిందీకి వ్యతిరేకంగా పుట్టుకొచ్చారు. దేశ వ్యవహారాలపైఇంగ్లీషు తెలిసినవారు పెత్తనం చేయాలనుకోవటమన్నారాయన.

రాజ్యాంగం నిర్దేశించిన విధంగా హిందీని అభివృద్ధి చేయడంకు ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు.

శ్రీ డి. యన్. తివారీ (కాంగ్రెస్-బీహార్) ప్రసంగిస్తూ ఇంగ్లీషు భాషను త్యజించడానికి ఇప్పటికైనా చాలా కాల వ్యవధిని నిర్ణయించుకోవడం అవసరమని సూచించారు. 20 ఏండ్ల కాలాన్ని నిర్ణయించడం పరోక్షంగా వుండే ఉద్దేశ్యం అభిప్రాయాన్ని ఆయన కలిగిస్తున్నారు.

రాజ్యాంగంలో నిర్దేశించబడిన విధంగా పదిహేను సంవత్సరాల కాలంలో అధికారభాష కావడానికి వీలుగా హిందీని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని శ్రీ తివారీ విమర్శించారు. ఈ కారణంగానే దేశంలో ఈ సమస్యపై వాదవివాదాలుఏర్పడినాయన్నారు

ఆంగ్లో ఇండియన్ సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోని మాట్లాడుతూ ఈ బిల్లును ప్రస్తుతానికి వాయిదా వేయాలని కోరారు. ఈ బిల్లును హిందీయేతర రాష్ట్రాల కూడపరచలేని ఆమోదానికి పంపించాలన్నారు. అలా పంపించడం కనీస మర్యాదఅనిపించుకొంటుందన్నారు.

శ్రీ యశపాల్ సింగ్ (స్వతంత్ర-యు.పి.)హిందీకరణకాని ఏర్పాటు అధికార భాషగా ఉపయోగపడేందుకు వీలుగా దానిని ప్రభుత్వం యిప్పటికన్నా అభివృద్ధి చేయవలసిందని విమర్శించారు. ఆయన మాట్లాడుతూ వుండగా సభ నేడు వాయిదా పడింది.

బరౌనీ నూనె శుద్ధి కర్మాగారం వద్ద 144వ సెక్షను

ఎనిమిది రోజులుగా కంట్రాక్టు కార్మికుల సమ్మె

మోంఘీర్, ఏప్రిల్ 23

బరౌనీ నూనె శుద్ధి కర్మాగారానికి చుట్టుప్రక్కల రెండు మైళ్ళపరకు 144 వ సెక్షన్ విధించబడింది ఇక్కడ నిన్న కొంత గలాటా జరిగింది.

గత ఎనిమిదిరోజులుగా, కంట్రాక్టు కార్మికులు, ఇక్కడ సమ్మె జేస్తున్నారు.

సమ్మెజేస్తున్న కార్మికులకు పనిలో నుంచి తొలగించి కంట్రాక్టర్లు నోటీసులు ఇచ్చారు బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమ్మెను చట్టవిరుద్ధంగా ప్రకటించింది.

కంట్రాక్టర్లవద్ద పనిచేస్తున్న కార్మికులను తొలగించడానికి ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతున్నది.

శ్రీ రామూకర్ సింగ్ ఎం.ఎల్.ఏ (కమ్యూనిస్టు), కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జగన్నాథ సర్దార్ గారలు బరౌనీ రిఫైనరీ మజ్దూర్ సంఘం కార్మికులు సమ్మె క్రమశిక్షణగా వున్నారని తెలియజేశారు.

విశాఖ కార్మిక మంత్రి ఇక్కడికివచ్చి సమ్మె పరిస్థితులను గుర్తించి, అధికారులతోను, కార్మిక నాయకులతోను చర్చించవలసిన్నారు.

ఫ్రెంచి పోలీసులు శుక్రవారం కాము, యూరోపియన్ రహస్య సైనిక సభ్యుడైన సర్జెంట్ బ్రేను అన్యక్రమం డిగార్ పైకుట్టేసి చేశారు నిత్ర అర్పి చేశారు.

స్వేచ్ఛాప్రపంచం

ఏథెన్స్ (గ్రీసు) లో శాంతి ప్రదర్శకుల అరెస్టు — వార్త.

'కొలంబో ప్రతిపాదనలను తీర్పుగా పరిగణించబోము'

కొలంబో రాష్ట్రాలు మధ్యవర్తులు కాదని చౌ ఎన్-లై ప్రకటన

పెకింగ్, ఏప్రిల్ 23

శాంతి-చైనా పరిహరించ వివాద పరిష్కారానికి కొలంబో సభ ప్రతిపాదనలను "తీర్పు"గా చైనా ప్రభుత్వం అంగీకరించలేదని నేటి రాత్రి చైనా ప్రధాని చౌ-ఎన్-లై అన్నారు. ఈ కొలంబో ప్రతిపాదనలను రూపొందించిన ఆరు ఆసియా-ఆఫ్రికా దేశాలను "మధ్యవర్తులుగా" కూడ తన ప్రభుత్వం అంగీకరించలేదని ఆయన అన్నారు

చౌఎన్‌లై గౌరవార్థం విందు అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీ సాబ్రీ చేసిన విందులో చైనా విధానాన్ని ఆయన సమర్థించారు.

అలీసాబ్రీ చైనాలో నాల్గు రోజుల పర్యటన ముగించుకొని రేపు ఢిల్లీ బయలు దేరుతున్నారు.

గత దేశంబయలో కొలంబో సభ ప్రతిపాదనలను రూపొందించిన ఆరు దేశాలలో విదేశ్‌ఆరబ్ రిపబ్లిక్ ఒకటి.

కొలంబో ప్రతిపాదనలు, వివరణలు భారతదేశం పూర్తిగా ఆమోదించింది ఉభయదేశాల మధ్య ప్రత్యక్ష సంభాషణలు జరిగేందుకు ప్రాతిపదికగా కొలంబో ప్రతిపాదనలు చైనా సూత్రప్రాయంగా ఆమోదించింది. రెండు విషయాలలోనూ తాము చేసిన వ్యాఖ్యానాలకు చైనాట్టుబడి వుంది.

సంప్రదింపులకు అనుకూల మైన పరిస్థితులు సృష్టించేందుకు చైనా చేయదలచినదంతా చేసిందనీ అంటూ చౌఎన్‌లై ఇంకా ఇలా అన్నారు. "కొలంబో ప్రతిపాదనలమీద భారత - చైనా దేశాలు చేసిన విస్తృత వ్యాఖ్యానాలను సమావేశంలో చర్చించుకోవచ్చు. సంప్రదింపులకు అవి మూలసూత్రాలు కావాలి"

రెండు రోజులక్రితం విందు సందర్భంలో అలీసాబ్రీ చేసిన ప్రసంగంలో "తీర్పు యివ్వటం కొలంబో సభ కర్తవ్యం కాదు" అనే భాగాలను చౌఎన్‌లై ఉల్లేఖిస్తూ ఇలా అన్నారు

"కొలంబో ప్రతిపాదనలను తీర్పుగా పరిగణించే స్థానంలో కొలంబో సమావేశ దేశాలు ఉండాలని ప్రస్తుతించడం, భారత - చైనా సంప్రతింపులకు మార్గాన్ని సుగమం చేయడానికి కాక, ఆ సంప్రతింపులను ఆటంకం ఏర్పరచటమే."

"దీనికి చైనా ప్రభుత్వం అంగీక

(మిగతా 6 వ పేజీలో)

షాఫైకు అలీసాబ్రీ ఆగమనం

పెకింగ్, ఏప్రిల్ 24

విశ్వ అరబ్బు రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రీ చైనాప్రధాని చౌఎన్‌లైతో కలసి చేయి షాఫైకు చేయికొన్నారు.

అలీసాబ్రీ షాంఘైకి చేరుకొనగానే అక్కడ పెద్దజనసమూహం అండాలతో, పూలతోవచ్చి ఆయనకు స్వాగతం యిచ్చారు.

"విశ్వ అరబ్బు రిపబ్లిక్ ప్రధాని జిందాబాద్" "ఆఫ్రికా ఆసియా సంఘీభావం వర్ధిల్లాలి" "ప్రపంచశాంతి వర్ధిల్లాలి" అనే నినాదాలను వారు యిచ్చారు

రాష్ట్రప్రభుత్వోద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు

పెంచ వలసిందిగా ఆదేశం ఇవ్వదలచలేదని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

రాష్ట్రప్రభుత్వోద్యోగులు ఉద్యోగ విరమణ వయస్సును 55 సంవత్సరాల నుండి 58 సంవత్సరాలకు పెంచమని, రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం ఎటువంటి సలహా ఇవ్వదలచలేదని కేంద్ర హోం మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ యస్ యస్ పెద్దీ అడిగిన ప్రశ్నకు హోంమంత్రి సమాధానం చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రులతో ఈ విషయాన్ని గురించి రాయడం జరిగిందనీ, కేంద్ర ప్రభుత్వం ఆలోచన ఏమిటో వారికి తెలుసునని, అందువల్ల అంతిమ నిర్ణయం చేయవలసింది రాష్ట్ర ప్రభుత్వాలేనని అన్నారు.

ఉద్యోగ విరమణ వయస్సుకు పెంచే అభిప్రాయం భారత సర్వీస్ నిబంధనలబిల్లు పదిహేనులో ప్రకటిస్తామని యశ్వంత్ సింగ్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానంగా చెప్పారు.

నదీ జలాల వివాదం:

మహారాష్ట్రకు కేంద్ర మంత్రి హామీ పైవ్యాఖ్యానించడానికి ఎ. సి. సుబ్బారెడ్డి నిరాకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 24

కృష్ణా, గోదావరి నదీజలాలను తాత్కాలికంగా వివిధ రాష్ట్రాలకు కేటాయిస్తూ కేంద్రం యిచ్చిన తీర్పును పునఃపరిశీలిస్తానని, కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి తమకు హామీయిచ్చినట్లు, మహారాష్ట్ర ఆర్థికమంత్రి చేసిన ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వ్యాఖ్యానించి నిరాకరించారు.

తాను కూడా ఆ విషయాన్ని పత్రికలలో చూశానని, అధికారపూర్వక వార్తకోసం తాను ఎదురుచూస్తున్నానని, అధికార వార్త కోసం జేతాకేమీ చెప్పలేనని అన్నారు.

కృష్ణానీటి పథకానికి సంబంధించి ఈ విషయం కేంద్రం ఇచ్చిన తీర్పులో ముఖ్యాంశమని ఆ విషయంపై మహారాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా పట్టుబడుతున్నట్లు కనిపిస్తున్నదని అన్నారు.

నాగార్జున ప్రణాళిక నాల్గవ సంవత్సరాంతంలోగా ఆంధ్రకు కేటాయించిన 800 టి యమ.సిల కృష్ణానీటిని పూర్తిగా వినియోగించుకోగలుగుతే ఆ భాగాన్ని మంత్రి వ్యక్తం చేశారు. మిగతా రాష్ట్రాలు యిచ్చిన ప్రణాళికాంతానికికూడా తమకు కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకోలేక పోవచ్చునని చెప్పారు. (వి.వి.)

భాషాబిల్లుకు వ్యతిరేకంగా పికెటింగ్ చేస్తున్న వాలంటీర్లు అరెస్టు

మద్రాసు, ఏప్రిల్ 24

అధికారభాషా బిల్లుకు వ్యతిరేకంగా బ్యాటన్‌లోని, హిందీ బోధ శాఖ కార్యాలయం సమీపాన 'టెలిఫోన్ భవన్' వద్ద పికెటింగ్ చేస్తున్న 51 మంది తమిళ - కేడనల్ పార్టీ వాలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు.

దక్షిణాదిననూనెపరిశోధనకు సోవియట్ నిపుణులురాక

మద్రాసు, ఏప్రిల్ 24

దక్షిణ భారతదేశంలో నూనె - సహజవాయువుల నిధులు ఎక్కడవున్నదీ పరిశీలించేందుకు సోవియట్ సాంకేతికనిపుణుల బృందం ఒకట త్వరలో వస్తుందని, భారతదేశంలోని రష్యా రాయబారి ఐ. ఎ బెరిడిక్టోవ్ పత్రికలవారికి తెలియజేశారు

ముంబాయి ప్రతినిధిత్వం మద్రాసు రాష్ట్రంలో ప్రయత్నిస్తుందని మాత్రం వారు ఇక్కడ రెండు సంవత్సరాల క్రిందటి భారతీయులకు 'నూనె. వనరుల వాయువుల' పరిశోధనలో శిక్షణ యిస్తారని చెప్పారు.

(మిగతా 6 వ పేజీలో)

హిందీయేతర ప్రాంతాలవారి సమ్మతి లేకుండా ముఖ్యమైన మార్పులు చేయబోమని శ్రీ నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

"హిందీయేతర ప్రజల ఆమోదం లేకుండా ఇంగ్లీషు భాషను ఉపయోగించు విధానంలో పెద్ద మార్పు చేయనని, తానిచ్చిన హామీకి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి వుంటుందని" ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో పునరుద్ఘాటించారు.

అధికార భాషల బిల్లుపై జరుగుతున్న చర్చలో శ్రీ నెహ్రూ జోక్యం చేసుకొని, ప్రధానిపైన ఒత్తిడి తేరడంవలన, ప్రభుత్వం నెహ్రూ వాగ్దానాన్ని భంగపరిచిందన్న ఫ్రాంక్ ఆంథోని విమర్శను ప్రస్తావించి, ఈ విధంగా జవాబు చెప్పారు.

"నేనిచ్చిన మాటకు కాపాడ్డం కోసంలో నాకు లోధపడటం లేదు. నామీద అన్ని గంటల ఒత్తిడులు వచ్చాయని ఆంథోని అన్నారు ఎవరు ఒత్తిడి చేశారో నాకు తెలియదు. నేనే ఒత్తిడికి లొంగలేదు. నేనిచ్చిన హామీ నా దృక్పథ మేగాక, ప్రభుత్వం దృక్పథంకూడాను. ఈ సభ ఆమోదంతో ఆహామీయిచ్చాను. ఆ హామీకి మేము పూర్తిగా బద్ధులమైవుంటాం. అప్పుడు మేం చెప్పినదానికి, ఇప్పుడు చెప్పినదానికి వ్యత్యాసమేమీ లేదు."

ఈబిల్లు కరణంలో ఆంగ్లానికి విధిస్తున్న కొనసాగింపనే 1965 తర్వాత ఇంగ్లీషు వాడకంపై రాష్ట్రాలు కట్టడం విధించిన ఆంక్షను తొలగించడమే ఈ బిల్లు లక్ష్యమని శ్రీ నెహ్రూ అన్నారు. "ఇంగ్లీషు, హిందీ భాషల మధ్య పోటీని మనం సమంగా ఆలోచించడం లేదు. ఆ విధంగా భావించడం తప్పు. ఈ పథకంలో ఇచ్చిన హామీనికూడ ఈ బిల్లు అనుసరించాలి"అని శ్రీ నెహ్రూ అన్నారు.

గత సమావేశంలోనే ఈ బిల్లుకు ప్రవేశపెట్టాలని ప్రభుత్వంఉద్దేశించింది; కాని, గత సమావేశంలో అత్యవసర పరిస్థితి మూలంగా ఆ దేశ విషయాలను చర్చించవలసివచ్చినందువలన, ప్రవేశపెట్టలేక పోయిందని ఆయన అన్నారు.

ఉద్దేశపూర్వకంగానే ఈ బిల్లును తీసుకు రాకుండా జాయిదా వేస్తుందని ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని, ఆ విధంగా నిందించినవారికి, ఈ బిల్లును జాయిదా చేయాలని కోరుతున్నారని ఆయన అన్నారు.

1965 తర్వాత, ఇంకా మిగిలి వున్నదేమీ లేకుండా ఇంగ్లీషు వాడుక కాలాన్ని విస్తరింప జేయడానికే ముఖ్యంగా ఈ బిల్లును ప్రవేశపెట్టామని శ్రీ నెహ్రూ అన్నారు. భాషలతోడావుంటేవుండవచ్చుగాని, బిల్లును పైన తెల్పిన విధంగానే అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

అంతకుముందు మాట్లాడడానికి శ్రీ నెహ్రూకు లేవగానే, శ్రీ నెహ్రూహిందీలో మాట్లాడాలని శ్రీ రాంబర్గి (సోష) మనవిచేశారు. శ్రీ నెహ్రూ ఇంగ్లీషులో ప్రసంగించడం ప్రారం

(మిగతా 6 వ పేజీలో)

గమనిక

చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రకటించిన రివిజనిస్టుల ప్రతిబింబం అనే వ్యాసానికి, భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగేవ్రాసిన సమాధానం పూర్తిపాఠం వచ్చే ఆదివారం (ఏప్రిల్ 28 వ తేదీ) విశాలాంధ్ర లో అనుబంధంగా ప్రచురిస్తున్నాము. పాఠకులు, ఏజంట్లు గమనించవలెను.

మేనేజరు
విశాలాంధ్ర

ఆలీసాబ్రీ, చౌఎన్‌లై సంభాషణలు

స్నేహ వాతావరణంలో జరిగాయని ప్రకటన

పెకింగ్, ఏప్రిల్ 23

విశ్వ అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీ సాబ్రీ, చైనా ప్రధాని చౌఎన్ లైతో నేడు స్నేహపూర్వకంగా సంభాషణలు చేశారని నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

పబ్లిక్ రంగంలో ఉపాధులు పెరుగుతున్న వైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

పబ్లిక్ రంగంలో ఉపాధులు మూడోపంచవర్ష ప్రణాళికప్రారంభించిన నప్పటినుండి 1962 సెప్టెంబరు వరకూ 8.7 శాతం పెరిగింది. ప్రయివేటు రంగంలో ఇదే కాలంలో 2.1 శాతం మాత్రమే ఉపాధులు పెరిగాయి.

ఈ విషయం అధికారిత్వాలు కలుపకడిన లెక్కలనుబట్టి తెలుస్తోంది.

ఉద్యోగాలలోపం నిరోధించేందుకు ఇటీవలు మరీ హెచ్చుగా దరఖాస్తులు పెట్టుకుంటున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన లెక్కలను పరిశీలించితే వారిలో 79 శాతం వరకూ నెలకు నూరు రూపాయల లోపు జీతాలు తెచ్చుకుంటున్నవారే.

1 శాతంఉద్యోగులకు 101 నుండి 250 రూపాయల వరకూ నెలజీతం వుంటుంది. మరొక శాతంకు మాత్రమే నెలకు 250 రూపాయలకన్నా జీతాలున్నాయి (వి.పి.ఎ.)

'నిర్బంధ పొదుపు పథకంలో ఇక మినహాయింపులుండవు'

లోక్‌సభలో జరిగిన చర్చకు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారతదేశం లాంటి బీదదేశంలో, సమాజంలోని బీద వరాలపై పన్నులభారాన్ని మోపడం తప్పదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు లోక్ సభలో ప్రకటించారు. నిర్బంధ పొదుపు పథకాన్నుండి మరికొన్ని పదుపాయాలు తలుగజేయడానికి ఆయన నిరాకరించారు.

దేశంలో పొదుపును పెంపొందించడానికి ఈ పథకం ప్రవేశపెట్టబడినది. ఈ పథకం వలన కొంత విజ్ఞాన ప్రచార కార్యక్రమం కొనసాగుతుంది. ప్రజలలో పొదుపు తత్వాన్ని అలవరచుతుంది అని ఆయన అన్నారు.

నిర్బంధ పొదుపు పథకపుపన్నుపై ఆరోపణ చర్చకు శ్రీ మొరార్జీ దేశాయి సమాధాన మిచ్చారు. నేను తిరిగి ఒక గంటసేపు సాగిన చర్చలో అనేక మంది సభ్యులు నిర్బంధ పొదుపు నుండి బీదవారు మినహాయింపబడాలని కోరారు.

జిల్లా కార్యదర్శి కేవలం వెయ్యి రూపాయలు తక్కువ.

శ్రీ దేశాయి సమాధానంలో ఇంకా ఇలా అన్నారు.

నిర్బంధ పొదుపు పథకంవలన అభివృద్ధిపరులు ఇంకా ఎక్కువఅవుతాయి గాబట్టి ప్రతిఒక్కరూ దానిలో భాగం తీసుకోవాలి. యిరవై శాతం తక్కువ భూమి కలిగి వున్నవారిని మినహాయించడం వలన సగంమంది వ్యవసాయదారులను మినహాయించినట్లయింది. కౌలుకు వ్యవసాయదారులను మినహాయించి వుండవచ్చు.

కాని ఈ కార్యక్రమంలో అంతా పాల్గొనాలి. కాబట్టి అందరికీ వర్తించాలన్నది నా దృక్పథం.

గ్రామాలలో పన్నులుగా వసూలు చేస్తున్న డబ్బు, కారి అభివృద్ధికి ఖర్చు పెడుతున్నదానిలో ఒక చిన్న భాగం మాత్రమే. వ్యవసాయ దారుల పరిస్థితులు మెరుగు పడాలనే నేను కోరుకున్నాను. వారికు బాగుచేయడానికే మేము ఈ పనికి పూనుకుంటున్నాం.

బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో పరిశీలించాలని పరిశీలను ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ యస్.యం. లేవ్వడి తీసుకొని వచ్చారు.

సవరణను స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యస్. ఎ. రంగా బలపరిచారు.

కాంగ్రెసు సభ్యులాలు శ్రీమతి కేణుకా రాయ్ ప్రసంగించుతూ, నిర్బంధ పొదుపుపథకంలో నుండి ఇంకా కొంత ఎక్కువ కిస్తు చెల్లించే వారిని మినహాయించాలని కోరారు. సంవత్సరానికి రు. 4,200 లకు తక్కువ ఆదాయం గలవారిని మినహాయించాలన్నారామె.

రాష్ట్రాలు నిర్బంధ పొదుపు పథకం కింద వసూలు చేసిన డబ్బు, కారి అభివృద్ధికి ఖర్చు పెడుతున్నదానిలో ఒక చిన్న భాగం మాత్రమే. వ్యవసాయ దారుల పరిస్థితులు మెరుగు పడాలనే నేను కోరుకున్నాను. వారికు బాగుచేయడానికే మేము ఈ పనికి పూనుకుంటున్నాం.

బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో పరిశీలను ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ యస్.యం. లేవ్వడి తీసుకొని వచ్చారు.

సవరణను స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యస్. ఎ. రంగా బలపరిచారు.

కాంగ్రెసు సభ్యులాలు శ్రీమతి కేణుకా రాయ్ ప్రసంగించుతూ, నిర్బంధ పొదుపుపథకంలో నుండి ఇంకా కొంత ఎక్కువ కిస్తు చెల్లించే వారిని మినహాయించాలని కోరారు. సంవత్సరానికి రు. 4,200 లకు తక్కువ ఆదాయం గలవారిని మినహాయించాలన్నారామె.

వరదలు

ఆంధ్రకు కేటాయించిన నిధులు

హైదరాబాద్, ఏప్రిల్ 24

రద్దుచేయబడ్డ విశాఖపట్నం మునిసిపల్ కౌన్సిల్ పునర్నిర్మాణానికి 1963 ఏప్రిల్ 7 నుండి మరొక ఆరునెలల పాటు వాయిదావేస్తూ గవర్నరు ఉత్తరువు జారీ చేశారు.

జాతీయ అత్యవసర పరిస్థితులవలన, ఎన్నికలు జరపడానికి పర్యవేక్షణాధ్యక్షులవలన ఈ వాయిదా చేయడం జరిగిందని తెలియజేస్తున్నది. (వి. వి.)

విశాఖపట్నం మునిసిపాలిటీ

రద్దు ఉత్తరువు ఆరునెలలు పొడిగిస్తూ గవర్నరుఉత్తరువు

హైదరాబాద్, ఏప్రిల్ 24

రద్దుచేయబడ్డ విశాఖపట్నం మునిసిపల్ కౌన్సిల్ పునర్నిర్మాణానికి 1963 ఏప్రిల్ 7 నుండి మరొక ఆరునెలల పాటు వాయిదావేస్తూ గవర్నరు ఉత్తరువు జారీ చేశారు.

జాతీయ అత్యవసర పరిస్థితులవలన, ఎన్నికలు జరపడానికి పర్యవేక్షణాధ్యక్షులవలన ఈ వాయిదా చేయడం జరిగిందని తెలియజేస్తున్నది. (వి. వి.)

ఆర్థిక సౌష్టవము పైననే దేశసౌష్టవము ఆధారపడివుంది

విశాలాంధ్ర

బండిముందు - గుర్రం వెనుక

"బండి ముందు - గుర్రం వెనుక"గా ఉంది మనప్రభుత్వం ఏది చేసినా.

పంచదార ధర పునర్నిర్ణయించబోతున్నామని, అందాకా ఫ్యాక్టరీలు వద్దకు విడుదలచేయవద్దని వారం రోజులనాడు కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ఒక కేక వేసింది.

ఇంకేముంది? దొంగ వ్యాపారులకు పండుగయింది. పరుకు అంతా బ్లాక్ మార్కెట్టులోకి పడిచింది, ధరలు పెరిగాయి. ఫ్యాక్టరీలవద్ద రు. 108 లు సీలింగ్ ధర వున్న పంచదార ఐస్తారు 125 అయింది. చిల్లరగా పేశేరు పదణాలు, ముప్పావలా పెరిగింది ఫలితంగా, ప్రజానీకం పంచదార కోసం నానాపాట్లూ పడవలసి వస్తోంది.

ధరలకు సంబంధించి ప్రభుత్వం ఒక నిర్ణయం చేయదలచినప్పుడు, పకడ్బందీగా తగు జాగ్రత్తలు తీసుకోకుండా, ముందుగానే టాం టాం వేయడం ఈ దుస్థితికి కారణం.

దానిమీద పార్లమెంటులో నిగ్గదీస్తే, అవసరమైన చర్యలు తీసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వాల అధికారమిచ్చామని, వారం పదిరోజుల్లో పరిస్థితి చక్కబడుతుందని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ జవాబు చెప్పారు. నిమ్మకు నీరెత్తినట్టు ఇటువంటి జవాబు చెప్పడం తప్పితే, ఈలోగా పంచదారధర పెరిగి ప్రజలు బాధపడతారన్న తొందర ఏ కోశానా ఉన్నట్టు తప్పడదు

అసలు ప్రభుత్వం, ఇటువంటి పని ఏదిచేసినా అనువాయితిగా ప్రజలకునష్టమూ, స్వార్థపరులకు లాభమూ కలుగుతూ వుండడం ప్రత్యేకించి గమనించదగినది.

నిన్నగాక మొన్న బంగారు కంట్రోలు ఉత్తరువు ఎంతటి దుష్ఫలితం కలిగించిందో, దొంగ బంగారం దాచినవాళ్లు రెండు చేతులా లాభం ఎలా పోగుచేసుకున్నారో జగమెరిగిన విషయం.

ఇంతలో ఈ పంచదార తంతు వచ్చింది. ధరల సంగతి పునరాలోచించ దలచుకున్నప్పుడు, పంచదార బ్లాక్‌మార్కెట్‌లోకి పోకుండా, ధరలు పెరగకుండా, ప్రజలు యిబ్బందిపడకుండా ప్రభుత్వం తగుచర్యలు తీసుకొని వుంటే చిక్కు ఉండేదికాదు. ఇప్పుడైనా ప్రభుత్వం బురాకటిక్ పద్ధతులను పక్కకు నెట్టి, ధరల విషయంలో చేయదలచుకున్న మార్పేమిటో శీఘ్రంగాచేసి, దొంగ వ్యాపారుల్ని, అధిక లాభాపేక్షపరుల్ని అదుపులో పెట్టాలి తక్షణం పంచదార దొంగల్వల్ని బయటకు తీయాలి ఫ్యాక్టరీలవద్ద వున్న పరుకును విడుదల చేయాలి. కంట్రోలు ధరకు అమ్మించాలి.

లేకపోతే, చేజేతులా ఈ పంచదార సమస్య కూడా ముదిరి పెద్దదికావచ్చు.

డిటెన్యూలపై మంత్రి సుబ్బారెడ్డి చౌకబారు అభాండాలు: శ్రీ సదాశివన్ ఖండన

అనంతపురం, ఏప్రిల్ 24

కమ్యూనిస్టు డిటెన్యూలకు ప్రభుత్వం ఇస్తున్న అలవెన్సులో ఒక నయాపైసాకూడ ఎవ్వరూ బయటికి పంపించడం లేదని, అలా పంపించడానికి నిబంధనల ప్రకారం కూడ వీలు లేదని, ప్రజలకోసం ఎంతో త్యాగం చేసిన వారిపై ఇటువంటి చౌకబారు ఆరోపణలుచేయడం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి లాంటివారికి తగదని బదివలనే జైలు నుండి విడుదల అయిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఐ. సదాశివన్ పేరొక ప్రకటన చేశారు.

శ్రీ సదాశివన్ ప్రకటన పాఠమిది:

"దర్శిలో యీనాడ్ నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారు కమ్యూనిస్టుడి డిటెన్యూలను గురించి బాధ్యత రహితముగా మాట్లాడారు. చేతకాకపోతే తోడ్పడుదు మన్నట్టి కొంతమంది కమ్యూనిస్టులను డిటెన్యూలుగా పెట్టడం పరకాదని, వెంటనే వారిని విడుదల చేయాలని ఆ సభలో మంత్రికి ఒక మహాజరు సమర్పించడమైనది. దానికి శ్రీ సుబ్బారెడ్డిగారు పరిమైన సమాధానము యివ్వకుండా, అపారత్యాగాలుచేసి ప్రజాసేవలో రాటుతేలిన కమ్యూనిస్టు డిటెన్యూలను నిందించారు. వారికి పరుల భోగ్యాలు కలిగించారని, స్వర్గం అనుభవిస్తున్నారని, వారి కిస్తున్న దివధత్యములో కొంత మిగిలించి ఇండ్లకుపంపించుకుంటున్నారని పంకాలు, పోఫాలు అనురాస్తుని, 1951లో బంగారు పుష్పాలని ఇప్పుడు అమ్ముకుంటున్నారని అసభ్యముగా ఆ మహాజరులో ఇచ్చారు.

ఇది చాల దురదృష్టకరం. డిటెన్యూలకు రోజూ ఇస్తున్న డబ్బు ఏరోజుకారోజు ఖర్చుపెట్టాలి. భత్యములకాకుండా అధికారికి ఒక్క పయా పైసా మిగిలిండ లేదు. రోజుకారోజు తెప్పించి యిస్తున్నారు. ధరలు పెరగటం మూలంగా కొన్ని అవసరమైన బాటిని డిటెన్యూలే స్వంతంగా కొని తెప్పించు కుంటున్నారు. ఆబ్బు చేసినవాళ్లకి చికిత్సప్పుడు అవసరమైన పథ్యపానాదులు కూడా స్వంత ఖర్చు మీద పెట్టుకుంటున్నారు. స్వంతి "పాకెట్ అలవెన్సు" క్రింద చిడీలు, చుట్టలు, బ్లేడులు, పంటచెరకు తప్ప ఇంకేమీ దానికి ఖర్చు పెట్టగూడదని ఉత్తరాలున్నాయి. ఆ డబ్బుకు సాధారణంగా జైలు అధికారులు తెప్పించియిస్తున్నారు. ప్రభుత్వము వారు యిచ్చే కనీస భత్యం నెలవారి పాకెట్ అలవెన్సు చాలక, కొంతమంది కెట్టర్లను ఆశ్రయించింది.

డిటెన్యూలకు యింటి వద్దనుండి డబ్బు తెప్పించుకుంటున్నారు. గుడ్డల అలవెన్సు చాలకపోతే సొంతంగా తెప్పించుకున్నారు. అవసరమైన మందులు అత్యవసరమైనప్పుడు, అధికారులు త్వరగా ఇవ్వనప్పుడు డిటెన్యూ లే సొంత డబ్బులో తెప్పించుకున్న ఘటనలు కూడా ఉన్నవి. అవసరమైన పత్రికలు డిటెన్యూలే సొంతంగా ధరిస్తున్నారు. ఇవన్నీ జైలు అధికారులు యేరోజు కారోజు రికార్డుల్లో వ్రాస్తూనే ఉన్నారు.

అవసర మైనప్పుడు సొంతడబ్బుతో అవసరంగా కూలి లు మాసుకొంటూ వుంటే అధికారులు వీలు లేదంటున్నారు. బంధువులు చూడటానికి వచ్చినప్పుడు భార్యా భర్తలు యింటి విషయాలు భూట్లాడుకొంటూంటే సి. ఐ. డీలు దగ్గరగా కూర్చుని వింటున్నారు.

ఇన్ని అవస్థలూ వుంటే రిటివిరుగుండకుండా అధికారులు ఉన్నారు కాబట్టి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఆ విధముగా చౌకబారుగా మాట్లాడటం ఆ మంత్రి పదవిని నిర్వహిస్తున్నందుకు తగదని కూడా ఆలోచించలేదు. శ్రీ సుబ్బారెడ్డిగారు రాష్ట్ర మంత్రిగారు యింతకాలమునుండి రాష్ట్ర పాయిలో రాజకీయ ఖైదీగా కారాగారపోషణ, బుజాపులు విచారణ లేకుండా నిర్బంధింపబడిన త్యాగధనులైన కమ్యూనిస్టు డిటెన్యూల మీద యిటువంటి విషయాలు విచారణాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని శ్రీ సుబ్బారెడ్డిగారు గుర్తుంచుకోవడం మంచిది."

రాష్ట్రానికి కిచ్చిన పంచదార కోటాను పక్షపాతంగా పంపకం చేయవలసినదిగా రాజస్థాన్ ప్రభుత్వం జిల్లా కెట్టర్లను ఆదేశించింది.

నదీజలాలపై మహారాష్ట్ర వైఖరి

మంత్రుల పత్రికాగోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కృష్ణా, గోదావరి నదీజలాల కేటాయింపును నిర్ణయించకుండా, నీటిని వాడుకోవడానికి అనుమతించిన పాత పద్ధతిని పునస్సమీక్షించవలసిందిగా తాము కేంద్ర ఇరిగేషన్ మంత్రిని కోరామని మహారాష్ట్ర మంత్రులు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

మహారాష్ట్ర ఆర్థిక మంత్రి భాస్కర్, పరిశ్రమల మంత్రి పంఖేకి, రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ యస్. వి. చావన్, కేంద్ర ఇరిగేషన్ మంత్రి రఫీఖిద్ అహమ్మద్‌తో సమావేశం జరిపిన తరువాత, వారి పత్రికాగోష్ఠి ఏర్పాటు చేశారు. వారిలో ఈ విధంగా చెప్పారు:

విశాఖపట్నంలో కృష్ణ నీటి ప్రవాహంలో 75 శాతం పరిమాణం నీరు ఎంతని అందజేసేదీ తెలియపరచమని కోరగా, ఆ ప్రకారంగా అందజేసిన నీటి పరిమాణం 2100 టి. యం. సి. వుంటుందని అందజేసినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. నీటి వాడకాన్ని అనుమతించడంలో, మూడు రాష్ట్రాల అవసరాలనూ, ఆ నదుల నీటి పరిమాణాన్ని, రక్షణ ప్రణాళికాంతం తరచూ దృష్టిలో పెట్టుకున్నట్లు ఆయనచెప్పారన్నారు.

1960 సంవత్సరం నదీ జలాలపై జరిగిన సమావేశంగురించి ఈమంత్రులు ప్రస్తావిస్తూ, 1960 సెప్టెంబరు తరువాత జరిగిన కొత్తనీళ్లయోజనలు మహారాష్ట్రం కట్టుబడి ఉండవలసిన్నట్లే తాము భావించినట్లు చెప్పారు.

కృష్ణా, గోదావరి నదీ జలాలలో 1970 తర్వాత లభ్యమయ్యే "మిగులు" దగిన నీటి సరఫరా" గురించి తాము చర్చించామని, అప్పటి నీటి సరఫరా సమస్యను కేంద్ర, రాష్ట్ర సాంకేతిక నిపుణులు సంయుక్తంగా పరిశీలిస్తారని తాము చెప్పినట్లు చెప్పారు.

కృష్ణా, గోదావరి బదుల లోయ ప్రాంతంలో ఒక్కొక్క రాష్ట్రానికి కేటాయించిన నీటి కేటాయింపు నిష్పక్షపాతపూర్వక ప్రాజెక్టులను నిర్మించడానికి తాము ఖచ్చితంగా వ్యతిరేకిస్తున్నామని తాము చెప్పారు.

తాము శ్రీశైలం ప్రాజెక్టును గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతమున్న కాలువద్వారా 15 టి. యం. సి. కృష్ణనీటిని మద్రాసు వాడుకుంటానికి శ్రీబచరిలో మహారాష్ట్ర అంగీకరించిందని చెప్పారు. ఈ నీటిని కొత్త ప్రాజెక్టు అయిన శ్రీశైలంనుండి తీసుకునే కొత్త ప్రతిపాదన ఉన్నట్లు కన్పిస్తోందన్నారు.

కొత్త ప్రాజెక్టునుండి మద్రాసు నీటిని తీసుకునే ప్రయత్నం జరిగితే, మహారాష్ట్ర తన అంగీకారాన్ని ఉపసంహరించుకుంటుందని తాము కేంద్ర మంత్రితో చెప్పాం.

గోదావరి-నీటివాడకం విషయంలో, మహారాష్ట్రకు సరిమితి నిర్ధిం, తతిమ్మా రాష్ట్రాలకు విధించలేదని తాము కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చి, ఆయన స్పష్టీకరణ యివ్వవలసిందని తాము చెప్పాము.

విజయనగరం ఎలక్ట్రిసిటి కార్మికుల సమావేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 28

విజయనగరం బ్రాంచి ఎలక్ట్రిసిటి కార్మికుల ఈ నెల 21 వ తేదీన ఇక్కడ సమావేశమయ్యారు. విజయవాడలో 13-14 తేదీలలో జరిగిన రాష్ట్ర యూనియన్ కార్యవర్గం చేసిన తీర్మానాలను ఆమోదించారు.

విశాఖ జోనల్ కార్యదర్శి శ్రీ పద్మనాభ్ హాలిబుల్లా అధ్యక్షత వహించారు. హనుమంతరావు కమిటి సిఫారసులను అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. పనివారు తొలగింపు వ్యతిరేక వారోత్సవం జరపాలని నిర్ణయించుకున్నారు.

శ్రీ రామారావు కార్యదర్శిగాను, శ్రీ టి. రామస్వామి సహాయ కార్యదర్శిగాను ఎన్నికయ్యారు. (వి. వి.)

సింహాచలానికి 4 వేల టన్నుల పంచదార ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారతదేశం సింహాచలానికి 4 వేల మెట్రిక్ టన్నుల పంచదారను ఎగుమతి చేస్తున్నదని లోక్ సభలో యస్. కె. పాటిల్ ప్రకటించారు.

దేశంలో ప్రస్తుతం వున్న పంచదార కొరత దృష్ట్యా ఎగుమతులను ప్రోత్సహించటం మానివేస్తారా అని శ్రీ యస్. యస్ వెన్నె అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, సింహాచలానికి ఎగుమతి చేసే పంచదార చాలా తక్కువని, అదికూడా ఆ ప్రభుత్వంతో కుదిరిన అనుసరించి పంపుతున్నామని అన్నారు.

వచ్చే సంవత్సరం చెఱకు పంట పరిస్థితి తెలిసేవరకు ఎగుమతులను ప్రోత్సహించదలచినట్లు చెప్పారు.

అంతర్జాతీయ దౌత్యాహిక క్రీడా సంస్థనుండి వైదొలగడానికి కాంబోడియా నిర్ణయించుకుంది.

జార్స్ మైదానంలో అంతర్జాతీయ పర్యవేక్షణదళం

ఉండడానికి లావోస్‌లోని మూడు పక్షాలకు ఒప్పందం

వియంతియాన్, ఏప్రిల్ 23

లావోస్‌లోని యుద్ధవిరమణ అంతర్జాతీయ అజమాయిషీ సంఘం ప్రతినిధివర్గాన్ని జార్స్ మైదానంలో ఉండడానికి సౌవన్నఫౌమా (తటస్థ), ఫాథెట్‌లావో, బౌనోమ్‌పక్షాలు మూడింటికీ ఒప్పందం కుదిరిందని తటస్థపక్ష నాయకుడూ, ప్రధాని అయిన సౌవన్న ఫౌమా నేడు ప్రకటించారు.

ఈ అంతర్జాతీయ అజమాయిషీ సంఘం ప్రతినిధివర్గం, తటస్థ పక్ష సైనికాని అయిన జనరల్ కాంగ్‌లీ ప్రధాన కార్యాలయంవద్ద ఉంటుంది.

జార్స్ మైదానంలో శాశ్వత యుద్ధవిరమణ అమలు జరుగుతుందనే ఆశాభావం తీరితో, రాజధాని వియంతియాన్‌లో పెరిగింది.

ప్రధాని సౌవన్న ఫౌమాతో తాను జరిపిన సంభాషణలో తాను తృప్తి చెందానని జనరల్ కాంగ్‌లీ విలేకరులతో చెప్పారు.

జనరల్ కాంగ్‌లీ తన ప్రధాన కార్యాలయాన్ని జార్స్ మైదానం నుండి మోంగ్ ఖుయాంగ్‌కి ఇటీవలే మార్చుకున్నారు. ఇప్పుడు తిరిగి జార్స్ మైదానానికి మారారు.

జనరల్ ఫౌమిసోవాన్ ధోరణి

శాంతి సంప్రతింపుల కాలక్షేపం తరుణ సాధనాని జనరల్ ఫౌమిసోవాన్ అన్నారు. కమ్యూనిస్టులు (పాథెట్ లావో) తగిన పరిష్కారం రాగానే దక్షిణ లావోస్‌లోని తటస్థ పక్ష స్థావరాలపై దెబ్బతీస్తారని ఆయన ఆశంకించారు.

కాంగ్‌లీకి సహాయంగా నేడ ల్ని పంపవలసిందని ప్రధాని సౌవన్న ఫౌమా కోరినట్లయితే, తన సేవల్ని పంచడానికి తాను సిద్ధంగా ఉన్నానని జనరల్ ఫౌమిసోవాన్ తెలిపారు.

ఆదివారంనుండి సాయుధ సంఘర్షణ లేదని ప్రధాని సౌవన్న ఫౌమా విలేకరులతో అన్నారు. ఉప ప్రధానీ, పాథెట్ లావో నాయకుడూ అయిన సుఫాన్నువాంగ్‌తో తాను జరిపిన సంప్రతింపుల ఫలితంగా సాయుధ సంఘర్షణను పూర్తిగా ఆపివేయడానికి కుదిరిన ఒప్పందాన్ని సౌవన్న ఫౌమా, కాంగ్‌లీకి తెలియజేశారు.

"పూర్తి ప్రశాంత పరిస్థితి నెలకొనేలా చూడవలసిందిగా జనరల్ కాంగ్‌లీని ఆదేశించాన"ని కూడా ఆయన విలేకరులకు చెప్పారు.

థాయ్‌లాండ్ దిక్కుగా అమెరికా సప్తమ నౌకాదళం

అమెరికా సప్తమ నౌకాదళం థాయ్‌లాండ్ తీరాన్ని సమీపిస్తున్నదని బెంబవడిన ప్రకటనను చూసారా అని ఒక సోవియట్ విలేకరి సౌవన్న ఫౌమాను అడిగారు.

"ఆ విషయం కూడా నేనూ కలిసుకుని అయినా, అమెరికా సప్తమనౌకాదళం తిరుగుగా విన్యాసాలు జరుపుతూ ఉంటుంది" అని ఆయన అన్నారు.

లోక్‌సభ కాంగ్రెసు సభ్యుని ఎన్నిక రద్దు

జబల్‌పూర్, ఏప్రిల్ 23

మధ్యప్రదేశ్‌లో లోక్ సభకు ఎన్నికైన కాంగ్రెసు సభ్యుడు శ్రీ విద్యాధరణ్ శుక్లా ఎన్నికల్లో అనీతి పద్ధతులను అవలంబించడం మూలంగా, ఆయన ఎన్నిక చెల్లకోరదని మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు యిచ్చింది.

ఈ ఎన్నిక చెల్లకోరదని, శ్రీ శుక్లాతో పోటీ చేసిన ఎస్. యస్. అభ్యర్థి శ్రీ కె. సి. భాగేల్ పిటిషన్ దాఖలు చేసారు. ఆయన ఎన్నిక పిటిషను క్రింది కోర్టు తోసివేసింది. క్రింది కోర్టు తీర్పుపై శ్రీ భాగేల్ హైకోర్టుకు అప్పీలు చేశారు.

జనసంఘ అభ్యర్థి ఎన్నిక రద్దు

మధ్యప్రదేశ్ శాసనసభకు ఎన్నికైన జనసంఘ అభ్యర్థి శ్రీ భాగీరథ్ బిర్లియా ఎన్నిక చెల్లకోరదని ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు యిచ్చింది. ఈ ఎన్నిక పిటిషన్‌ను కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యమధర్మదాస్ దాఖలు చేశారు.

గఫార్ ఖాన్ అనారోగ్యస్థితి

తగు సౌకర్యాలు కలిగించవలసిందిగా విజ్ఞప్తి

రావల్పిండి, ఏప్రిల్ 23

గత రెండేళ్ళుగా ఖైదులోఉన్న ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌కి తగిన సౌకర్యాలు కలిగించవలసిందిగా, ఆయన కుమారుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్, పాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వలీఖాన్ జాతీయ అవామీపార్టీ నాయకుడు. ఈయన ఇటీవలకే తన తండ్రిని చూడికచ్చారు.

గఫార్‌ఖాన్ ఆరోగ్యం క్షీణించిందనీ తగిన వైద్య సౌకర్యాలూ ఇతర వసతులూ లేకపోవటం వల్ల ఆయన గిండనీ, ఆయన నిన్న లాహోర్‌లో ఒక పత్రికాగోష్ఠిలో తెలిపారు గఫార్‌ఖాన్ పాదాలుపొంగాయనీ, కళ్ళకోసం పులతో కూడా బాధపడుతున్నారనీ, వలీఖాన్ తెలిపారు.

గఫార్‌ఖాన్ డిటెన్యూని మరోసారి మరుసటి పాలు పాటు పాడినట్టూ, ప్రభుత్వం ఏప్రిల్ ఒకటవ తేదీని ఉత్తరువు జారీ చేసిందన్నారు.

చదువుకున్న అమ్మాయిలు చిత్రంపై దావా కొట్టివేత

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో

హైదరాబాద్, ఏప్రిల్ 28

అన్నపూర్ణా వారి "చదువుకున్న అమ్మాయిలు" చిత్రంలో మైకేల్ రిప్రెజెంటేటివ్‌ను అవమానపరచే విధంగా చిత్రీకరించారంటూ దాఖలు చేయబడిన దావాను నేడిక్కడ సిటీసివిల్ కోర్టులో జడ్జి శ్రీ కె. వెంకటరత్నంగారు కొట్టివేశారు.

తీర్పు యిచ్చేముందు న్యాయమూర్తి చిత్రాన్ని చూశారు.

అతి స్వల్ప కారణంతోనూ లిటిగేషన్ దృష్టితోనూ మాత్రమే ఈ కేసు దాఖలు చేయబడిందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

మైకేల్ రిప్రెజెంటేటివ్‌ను ఈ చిత్రంలో అపహాస్యంపాలు చేశారనీ, ఆ కారణంగా ఈ చిత్రం ప్రదర్శించకుండా ఆపివేయడమే కాక నష్టపరిహారం కూడా యివ్వవలసిందిగా మైకేల్ రిప్రెజెంటేటివ్ ప్రాధేయపడ్డారనీ ఈ కేసును దాఖలు చేశారు.

జడ్జి తన తీర్పులో ఇంకా యిలా చెప్పారు:

"1956 లో రూపొందించబడిన సినిమాటోగ్రాఫ్ సెన్సార్ రూల్సు క్రింద పరిశీలించి సర్టిఫికెట్ యిచ్చిన తరువాతపదివంతర్నాలవరకు దాని ప్రదర్శనకు అభ్యంతరం వుండదని అన్నారు.

ఆ తరువాత చిత్రంలో అందుకు సంబంధించిన సంభాషణలు చదివి వినిపించి, అందులో పదవుడ్డాన్నికి సంబంధించినదేమీ కనపడటంలేదనీ, దీనివలన మైకేల్ రిప్రెజెంటేటివ్‌వర్గం ప్రతిష్ఠకు భంగ మేమీ కలుగదని అన్నారు.

దావాను కొట్టి వేస్తూ ప్రతివాది ఖర్చులుకూడా వాది చెల్లించుకోవాలని న్యాయమూర్తి తీర్పు నిచ్చారు.

11 జిల్లాలలో తిపికల్లు దుకాణాల వేలం

హైదరాబాద్, ఏప్రిల్ 24

రాష్ట్రంలోని 11 జిల్లాలలో తిపికల్లు దుకాణాలవేలం ఏప్రిల్ 15 వ తేదీన ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాలవద్ద జరిగింది.

వేలంలో పాట కొట్టింపబడేసున్న వారికి ఏప్రిల్ 21 తేదీనుండి సెప్టెంబరు 30 వరకు అనుమతిపత్రాలు ఉంటాయి.

వేలం పూర్తయిన జిల్లాలు ఇవి: నిజామాబాదు, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం కర్నూలు.

చుంగ్‌హ్వా స్కూలు ఆస్తుల జప్తుపై చైనా నిరసన ప్రకటన

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 28

భారతదేశంలోని హుంగ్‌హ్వా పాఠశాలలఆస్తులను లాక్కున్నందుకు ప్రజాసార్వభౌమ్ చిలీకాంగ్ మంత్రిత్వశాఖ ఒక నిరసనపత్రాన్ని పంపినట్లువచ్చినా వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

ఈ నిరసన పత్రాన్ని పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి అందజేశారు.

"చైనా అనుకూల కమ్యూనిస్టులు" దేశాన్ని విడిచిపెట్టాలి, లేదా జైళ్ళలో వుండాలని లాల్‌బహదూర్ శాస్త్రి

వారణాసి, ఏప్రిల్ 23

"చైనా అనుకూల కమ్యూనిస్టులు" భారతదేశాన్నుండి బయటకు వెళ్లిపోవాలో, లేదా జైళ్లలో అలాగేవుండిపోవాలి"అని కేంద్ర వ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ చెప్పారు.

భారతదేశాన్ని, చైనాను పరస్పరం గొడవపడేలా చేయటానికి కమ్యూనిస్టులు జైళ్లలో వుండి తీరవలసిందే నన్నారు. కొందరికి శిక్షలూ పడ్డాయన్నారు.

భారతదేశంపై చైనా దురాక్రమణ జరపలేదని ఈ కమ్యూనిస్టులంటున్నారనీ, అసలు తప్పంతా భారతదేశానిదేనని వాదిస్తున్నారని శ్రీ శాస్త్రి అన్నారు.

అత్యవసర పరిస్థితుల దృష్ట్యా అనుమతులో వుండవలసిన అవసరాన్ని ఆయన గట్టిగా సమర్థించారు. చైనా అనుకూల కమ్యూనిస్టులపై తప్ప ఇతరులెవరికీ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా క్రింద డిటెన్యూ చేయబడలేదన్నారు.

హనుమాపురంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఏప్రిల్ 30

గుంటూరు జిల్లా, నరసరావుపేట తాలూకాలోని హనుమాపురం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒకరు దగ్ధమైపోయారని కేంద్ర పోలీసు కార్యాలయానికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

సుమారు 60 ఇండ్లు దగ్ధమయినట్టనీ, రు 25,000 నష్టం వుంటుందని అంటున్నారు.

హిందీవలనజాతీయ అనైక్యత ఏర్పడుతుందట!

మద్రాసులో జరిగిన భాషా సదస్సులో తీర్మానం

మద్రాసు ఏప్రిల్ 28

ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెడితే జాతీయ ఐక్యతకు వారి తీస్తుందని నేడిక్కడ జరిగిన అధికార భాష సదస్సులో ఒక తీర్మానం చేశారు.

సమావేశానికి డా. పి. పి. రామస్వామియయ్యర్, అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు. శ్రీ కె. గోపాలాచారి ప్రస్తుతంత్రకార్యదర్శి, శ్రీ వి. ఆర్. నెడున్ చెళియన్, (డి.యం.కె. ప్రతిపక్ష శాసనసభా నాయకుడు), శ్రీ ఇ. ఎ. కె. సంపత్ (తమిళ నేషనల్ పార్టీ నాయకుడు), ప్రొఫెసర్ కె. పి. నీలకంఠశాస్త్రి ప్రభృతులు పాల్గొన్నారు.

లావోస్ సమస్య

సోవియట్ విమర్శకు అమెరికా అక్కసు

వాషింగ్టన్, ఏప్రిల్ 24

లావోస్‌లోని ప్రస్తుత పరిస్థితి అమెరికాకే బాధ్యతఅని సోవియట్ గట్టిగా విమర్శించడం "ఆశ్చర్యకరంగా" ఉన్నదని అమెరికా విదేశాంగశాఖాధికారి నేడు అన్నాడు.

సోవియట్ విమర్శ నిజం కాదనీ, లావోస్‌లోని అమెరికా సైనిక సిబ్బందినంతటినీ అక్కడి నుండే లావోస్ నుండి తొలగించేశామని అధికారి అన్నాడు.

అమెరికా తరఫున బ్రిటన్ వకాల్తా

లండన్, ఏప్రిల్ 28

లావోస్ వ్యవహారాల్లో అమెరికా జోక్యంలేకుండుకుంటున్నదే శేషితుర్పడ నిజం కాదని బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ గట్టిగా వాదించాడు. కమ్యూనిస్టు సహాయకులుగా తయారుకు, సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోకు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో లార్డ్ హోమ్ అమెరికా తరఫున అలా వాదించాడు.

హోమ్‌తో హారిమన్ సమాలోచనలు

అమెరికా విదేశాంగ వ్యవహారాల మంత్రి అవెరెల్ హారిమన్ బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోంతో నేడు మధ్యాహ్నపు సమావేశాలు జరిపారు. మరి కొంతసేపు ఉన్నత అమెరికా అధికారులూ బ్రిటిషు ప్రభుత్వ ఉన్నతాధికారులూకూడా ఈ సంభాషణల్లో పాల్గొన్నారు.

హారిమన్ హౌస్‌లో ఫ్రెంచి అధికారులతో లావోస్ పరిస్థితులనుగురించి చర్చలుజరిపి లండన్ వచ్చారు. లావోస్ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని హారిమన్ అన్నాడు.

అంతర్జాతీయ అజమాయిషీ సంఘం ప్రతినిధివర్గాన్ని జార్స్ మైదానంలో ఉండడం ఉపయోగకరంగా ఉంటుందన్నాడు.

అట్లాంటిక్ కూటమి ఉనికి అణ్వాయుధ బలం ఏర్పడగలదని తమ కిష్టము కురుంత సమ్మతంగా ఉందని అమెరికావారంటున్నారు.

చుక్కలంటుతున్న పంచదార ధర

విజయవాడ, ఏప్రిల్ 24

వ్యాపారస్తులు పంచదార ధరను విపరీతంగా పెంచినట్లు రాష్ట్రం నలుమూలలనుండి వార్తలు వస్తున్నాయి. విజయవాడలో పంచదార ధర కిల్లో 1-60 న. పైసల చొప్పున అమ్ముతున్నారు. టోకు వ్యాపారులు ధర పెంచివేయడంవల్ల తాము పెంచక తప్పడం లేదని, చిల్లర వ్యాపారస్తు లంటున్నారు.

రాజమండ్రిలో

రాజమండ్రి, ఏప్రిల్ 28

గత శనివారం నాడు ఐస్తా పంచదార రు. 123/, రు. 128/ అమ్మబడి. ఈ రోజు రు. 150/- అమ్మారు.

చిల్లరగా కిలో రు. 1-12-0 అమ్మిన ధర ఈరోజు రు. 2-4-0, రు. 2-8-0 వరకూ అమ్మారు.

ఇంకా రెండు మూడు రోజుల వరకు తత్స్థితి కొనసాగవచ్చునని అంటున్నారు. జనం ఒకటి రెండు రోజులలో ఇలా పంచదార ధర పెరగడంతో తీవ్రాందోళన పడుతున్నారు.

కంచికచర్లలో

కంచికచర్ల, ఏప్రిల్ 28

కంచికచర్లలో ఇటీవలి వరకూ 1 కిలో (1400 గ్రాములు) రు 1-12 లు అమ్ముచుండిన పంచదార యిప్పుడు రు 2-50 లు అమ్ముడౌతున్నది.

కీ. శే. యల్లాప్రగడ సుబ్బారావు చిత్రపటం ఆవిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్ వైద్య మహాసభ నేడిక్కడ ప్రారంభమైంది. ఆ సందర్భంలో, అమెరికాలో పనిచేసిన ఆంధ్ర ప్రముఖ డాక్టరు కీ. శే. యల్లాప్రగడ సుబ్బారావుగారి చిత్రపటాన్ని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆవిష్కరించారు.

భారత దేశంలోనూ, విదేశాల్లోనూ వైద్యవృత్తి శ్రీ సుబ్బారావు గారి సేవలను పోషకుడు ఆహారపరిశోధనా ప్రయోగశాల డైరెక్టరు శ్రీ సి. గోపాలన్ ప్రశంసించారు.

బ్రిటన్‌లో రహస్య స్థావరాలు

వెల్లడిచేసిన వారిపై చర్యలు తీసుకొంటామని మాక్మిలన్

లండన్, ఏప్రిల్ 28

అణుయుద్ధం సంభవిస్తే ప్రభుత్వం తీసుకోవలసిన అత్యవసర పథకాలను యీ మధ్య విస్తృతంగా పంచిపెట్టబడిన కరపత్రాలు వెల్లడిచేసినదాని పై బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ మాట్లాడుతూ "జాతి భద్రతకు అది తీవ్ర ప్రమాదం కాదని" అన్నాడు.

అతి ప్రాముఖ్యంగల రహస్యాలకు సంబంధించిన సూచనలు కార్యకలాపాలకు, యీ వ్యవహారానికి మధ్య అట్టే పోలికలేదని పార్లమెంటులో మాట్లాడుతూ మాక్మిలన్ అన్నాడు.

కాని ఉద్దేశపూర్వకంగా భద్రతకు ప్రమాదం కలిగించటం చాల తీవ్రమయినదనీ, ఖండించదగ్గ విషయమనీ, దీనికి బాధ్యులైనవారిపై కఠినచర్యలు తీసుకొంటామని ఆయన అన్నాడు.

ఈ రహస్యాలను వెల్లడిచేసే వేలకరపత్రాలను అణుబాంబు వ్యతిరేక ప్రదర్శకులు యూనియన్ స్క్వేర్ వద్ద పంచిపెట్టారు.

ప్రభుత్వ ప్రాంతీయ కార్యస్థానం గురించి ఆ కరపత్రం పేర్కొన్నదని మాక్మిలన్ ప్రస్తావిస్తూ అది నిగూఢ రహస్యమేమీ కాదన్నాడు.

గత యుద్ధంలో ప్రాంతీయ కమిషనర్లు గొంతెత్తైన్యంతో ఆయా స్థానాలలో ఉన్నారనీ, ఆ ప్రాంతంలో ప్రభుత్వ కార్యకలాపాలను పర్యవేక్షణ చేయటం వారి కర్తవ్యమని ఆయన అన్నాడు.

హిందీ

'గోదావరిపై బ్యారేజ

పెండ్లికానుక

అనకాపల్లి వాస్తవ్యుడు శ్రీ కోలమూరి సూరిరాజు శ్రీమతి గోవిందమ్మ గార్ల వివాహ సందర్భంలో అనకాపల్లి కమ్యూనిస్టుకమిటీకి రూ. 5 లు కానుక నిచ్చారు.

ఒరిస్సా శాసనసభకు జరిగిన ఒక ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి ఒక సీటు గెలిచాయి. స్వతంత్రపార్టీ అభ్యర్థి ఓడిపోయారు.

రేడియో

శుక్రవారం, ఏప్రిల్ 26
శక 1888, వైశాఖ 6

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 ప్రసార విశేషాలు; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి సుధాకరి; 7-00 తె. వా; 7-15 నేటివిశేషం; 7-20 గాంధీమార్గం; 7-30 వేణువు; 8-00 ఆం. వా; 8-15 హైదరాబాదు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం; 1-30 భారతదేశం - వైవిధ్యభారతం (రూపకం); 1-40 హిందీ వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 జయభేరి (రూపకం); 7-45 సంగీత కచేరి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఇండియా అండ్ ది డ్రామా; 9-30 స్వప్నములో రాణాప్రతాప్ (నాటిక) రచన: పి. కోదండరామశాస్త్రి; 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి; 10-35 సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తిసుధాకరి; 7-00 తె. వా; 7-15 ప్రస్తుతాంశం; 7-20 గాంధీ మార్గం; 7-30 వేణువు; 7-45 పదియెలిక్; 8-00 ఆం. వా; 8-15 దేశభక్తిగీతాలు; 8-30 టి. వి. విశ్వనాథ్; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 డి. కె. పట్టమ్మాళ్; 1-30 పదియెలిక్; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి. వలె; 2-10 ఉ. వా; 2-20 హై. వి. వలె; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వార్తలు; 6-20 మరాఠీ శ్రోతలకు; 7-00 తె. వా; 7-15 గాంధీపథ్ (హిందీ); 7-30 హై. వి. వలె; 7-45 కర్ణాటక సంగీత కచేరి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 నాటిక; 9-45 మేరా బచ్చా (నాటిక, హిందీ); 10-15 పదియెలిక్; 10-35 సమాప్తి.

హైదరాబాద్ - బి

39.43 మీ (3855 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-0 హై. ఎ. వలె; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్);

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-00 దిన; 2-30 సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-30 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 జయభేరి (రూపకం); 7-45 హై. ఎ. వలె, 9-15 ఇండియా అండ్ ది డ్రామా; 9-30 హై. ఎ. వలె, 9-45 టి. వి. విశ్వనాథ్; 10-30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోహెర్జ్)
60.98 మీ (4920 కిలోహెర్జ్)

ఉదయం: 6-45 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 తెయిది తిరిప్పుగళే; 8-00 ఆం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 సమాప్తి.

1-00 మాదరి నిరప్పి (శ్రీలంకకు); 1-30 ఆం. వా; 1-40 గీతిమంజరి; 1-50 తె. వా; 2-00 మధురగీతం; 2-10 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు; 6-05 ప్రాంతీయ తెయిదిగళే; 6-20 జాతావరణ మాదిరి, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం). 6-35 స్త్రీతిరువిళాళ్ కృతులు; 7-00 తె. వా; 7-15 సంగీతమాలు; 7-30 జయభేరి రూపకం, తెలుగు); 7-45 టి. యమ్. త్యాగరాజన్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఇండియా అండ్ ది డ్రామా; 9-30 ఎస్. పార్థసారథి ఆంగ్లప్రసంగం; 9-40 పాశ్చాత్య సంగీతం; 10-35 జనగణమన, సమాప్తి.

రు50 వేలయే 35 సెంట్లభూమి ఫ్యాక్టరీ యజమానికి దఖలు

ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ చర్యను నిరసిస్తూ ప్రభుత్వానికి ప్రజల అర్జీలు

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 23

కడపజిల్లా ప్రొద్దుటూరులో సుమారు 50 వేల రూపాయల ఖరీదయ్యే 35 సెంట్ల స్థలాన్ని, తన పూర్వ తీర్మానానికి విరుద్ధంగా, ఒక సాహుకారుకు పట్టాకివ్వాలని సిఫార్సు చేసిన ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ చర్యను నిరసిస్తూ, పట్టణప్రజలు, ప్రజాసంస్థలు ప్రభుత్వానికి అర్జీలు పంపుకొన్నారు.

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ కొత్త బస్టాండు కెదురుగా ఫ్యాక్టరీలకు, పాలిటెక్నిక్ స్కూలుకు పోయే మెయిన్ రోడ్డు ప్రక్కనవున్న ఈ ప్రభుత్వస్థలాన్ని తన సొంతం చేసుకోవాలని జిన్నింగ్ ఫ్యాక్టరీ యజమాని శ్రీ పేర్ల శివారెడ్డిగారు తహసీల్దారుకు అర్జీపెట్టుకోవడం, అందుపై పట్టణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మునిసిపల్ కౌన్సిల్ లోని మెజారిటీ సభ్యులు ఈ స్థలాన్ని ఆ వ్యక్తికి కట్టబెట్టబూనుతూ తీర్మానం చేయడం, పట్టణంలోని అన్నివర్గాల ప్రజల్లోను తీవ్ర ఆందోళన కల్గించింది.

ఈ తీర్మానానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు కౌన్సిలరు శ్రీపద్మనాభయ్యగారు అసమ్మతి తెలిపారు. ఈ స్థలమున్న 4 వ వార్డు కౌన్సిలరు శ్రీ పల్లా సుబ్బరాయుడుగారు అసమ్మతి నూదకంగా వాకౌట్ చేశారు.

ఈ స్థలం కోసమై దాదాపు 10, 12 ఏండ్ల నుండి కూడ శ్రీ శివారెడ్డిగారి తండ్రి అర్జీలు పెట్టుకోవడం, అప్పటి కౌన్సిలు, ఆ స్థలం భవిష్యత్తులో మునిసిపాలిటీ అవసరాలకు వుపయోగపడుతుంది, కాబట్టి ఒక వ్యక్తికి పట్టా కిచ్చుటకు వీలు లేదని అభ్యంతరం తెలుపడం జరుగుతూ వచ్చింది.

కాని 1962 నవంబరు 30 వ తేదీన మునిసిపల్ కౌన్సిలులో 24 మంది సభ్యుల్లోను 14 మందిని కూడగట్టుకొని శ్రీ పేర్ల శివారెడ్డిగారు ఒక తీర్మానం ప్యాసుచేయించుకొన్నారు. ఆ తీర్మానంలో ఆస్థలం మునిసిపాలిటీకి అవసరం లేదు కాబట్టి శ్రీ శివారెడ్డిగారికి పట్టా కిచ్చుటకు కౌన్సిల్ కు ఎలాటి అభ్యంతరమూ లేదంటూ కలెక్టరుకు సిఫారసు చేశారు. ఈ తీర్మానం చేసినవారిలో స్థానిక శాసనసభ్యుడు శ్రీ పొన్నాం ఎర్రమునిరెడ్డిగారి వాయక త్యాస ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న 11 మంది సభ్యులు, అధికారపక్షమైన ప్రజాజన సంఘానికి చెందిన ముగ్గురు సభ్యులున్నారు. వైర్మన్‌తో సహా కొంతమంది సభ్యులు ఆ సమావేశానికి హాజరు కాలేదు. ఆశ్చర్యమేమంటే ఈ తీర్మానం చేయడానికి ముఖ్య కారకులైన శ్రీ పొన్నాం ఎర్రమునిరెడ్డిగారే ఇంతకుముందు 10, 12 ఏళ్ళనుండీ కాను వైర్మన్‌గా వున్నకాలంలో యీ స్థలాన్ని మునిసిపాలిటీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఒక వ్యక్తికి పట్టాలిచ్చుటకు వీల్లేదని గట్టిగా పోరాడినవారిలో ముఖ్యుడు.

అపలు ఈ సలంగోన్ని సంవత్సరాలుగా మునిసిపల్ బుక్ పెట్టగా వినియోగింప బడుతూ మునిసిపాలిటీకి ఆదాయం సంపాదించి పెడుతూవుంది. ఈ సంవత్సరం కూడా యా బళ్ళ మెట్టలో బళ్ళపై పన్ను వసూలు జేసే అధికారం గజెట్‌లో ప్రకటించి వేలం కూడ పాడాము. అటువంటి స్థలాన్ని 'మునిసిపాలిటీకి అవసరం లేదు కాబట్టి శ్రీ శివారెడ్డిగారికి పట్టా కిచ్చుటకు తమ అభ్యంతరం లేదని సభ్యులు చేసిన మునిసిపల్ కౌన్సిలర్ల చర్యను పట్టణ ప్రజలు గర్హిస్తున్నారు.

అంతేకాదు; నవంబరు 30 వ తేదీన యీ తీర్మానం చేయకముందే 1962 ఆగస్టు 29 వ తేదీన కమ్యూనిస్టు కౌన్సిలరు శ్రీ యం. గోవిందుగారు, పట్టణంలోని లారీలకు జట్కాలకు ఎటువంటి స్టాండు సౌకర్యము లేని దృష్ట్యా ఒక పరిస్థితిని లారీ, జట్కా స్టాండు నిర్మించు నిమిత్తమై పైస్థలమును మునిసిపాలిటీకి పట్టా కివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ప్రవేశపెట్టివున్నారు. ఆ తీర్మానాన్ని కౌన్సిలులో ఏకగ్రీవంగా ఆమోదించి జిల్లా కలెక్టరుకు పంపించారు. ఆ తీర్మానం కలెక్టరు పరిశీలనలోవుండగనే తిరిగి నవంబరులో ఆగస్టు తీర్మానాన్ని రద్దు చేసి ఆ స్థలం ఒకవ్యక్తికి పట్టా కివ్వమని ప్రభుత్వానికి సిఫారసుచేస్తూ పట్టా నిచ్చుటకు కౌన్సిల్ కు ఎలాటి అభ్యంతరమూ లేదంటూ కలెక్టరుకు సిఫారసు చేశారు. ఈ తీర్మానం చేసినవారిలో స్థానిక శాసనసభ్యుడు శ్రీ పొన్నాం ఎర్రమునిరెడ్డిగారు వైస్ చైర్మన్ తో సహా కొంతమంది సభ్యులు ఆ సమావేశానికి హాజరు కాలేదు. ఆశ్చర్యమేమంటే ఈ తీర్మానం చేయడానికి ముఖ్య కారకులైన శ్రీ పొన్నాం ఎర్రమునిరెడ్డిగారే ఇంతకుముందు 10, 12 ఏళ్ళనుండీ కాను వైర్మన్‌గా వున్నకాలంలో యీ స్థలాన్ని మునిసిపాలిటీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఒక వ్యక్తికి పట్టాలిచ్చుటకు వీల్లేదని గట్టిగా పోరాడినవారిలో ముఖ్యుడు.

అపలు ఈ సలంగోన్ని సంవత్సరాలుగా మునిసిపల్ బుక్ పెట్టగా వినియోగింప బడుతూ మునిసిపాలిటీకి ఆదాయం సంపాదించి పెడుతూవుంది. ఈ సంవత్సరం కూడా యా బళ్ళ మెట్టలో బళ్ళపై పన్ను వసూలు జేసే అధికారం గజెట్‌లో ప్రకటించి వేలం కూడ పాడాము. అటువంటి స్థలాన్ని 'మునిసిపాలిటీకి అవసరం లేదు కాబట్టి శ్రీ శివారెడ్డిగారికి పట్టా కిచ్చుటకు తమ అభ్యంతరం లేదని సభ్యులు చేసిన మునిసిపల్ కౌన్సిలర్ల చర్యను పట్టణ ప్రజలు గర్హిస్తున్నారు.

పోలవరం (వైరా) పంచాయతీ అధ్యక్షులు శ్రీ కాళమూరి సీతారామయ్యగారు

ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన సోమవరం

ఖమ్మం, ఏప్రిల్ 22

ఖమ్మంజిల్లా వైరా బ్లాక్ లోని సోమవరం (వైరా) పంచాయతీ 1960-61; 1961-62 పోటీలలో వైరా బ్లాకులో తరువాగా రెండు సంవత్సరాలు ఉత్తమ పంచాయతీగా ఎన్నికైంది. ఈ పంచాయతీ అధ్యక్షులు ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు, విశాలాంధ్ర విలేకరి అయిన శ్రీ కాళమూరి సీతారామయ్యగారు. ఈ పంచాయతీకి రెండు సంవత్సరాలకు రెండువేల రూపాయల బహుమతిగా లభించాయి. 1961 లో ఈ పంచాయతీ కమ్యూనిస్టుల అధికారంలోనికి వచ్చింది. (వి. వి.)

మరమ్మతులులేని సాగరం చెరువు

ఆయకట్టు భూమికి తరీపన్ను కట్టరాదని డిమాండు

లక్ష్మీనర్సుపేట, ఏప్రిల్ 23

శ్రీకాకుళంజిల్లాలో పర్యటిస్తున్న కార్మికమంత్రి శ్రీ గురుమూర్తికి లక్ష్మీనర్సుపేటలో ఏప్రిల్ 14 న ప్రజాసంఘాలు వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయోత్పత్తిదారుల సంఘం తరపున మంత్రికి మెమోరాండం యిచ్చారు. వ్యవసాయ కార్మికులలో నిరుద్యోగం, వసతి సౌకర్యాలు లేకపోవడం గురించి వివరించి గ్రామంలో హైర్ - పర్చేజీ పథకంయొక్క వ్యవసాయ కార్మిక కాలనీ నిర్మించాలని కోరారు.

గ్రామంలో వ్యవసాయ కార్మికులకు ఏడాది పొడుగునా పని కల్పించేటందుకై వ్యవసాయాన్ని వృద్ధిచేయాలనీ, దాని కోసం వంశధార మీద పంపింగ్ ప్రాజెక్టు నిర్మించాలనీ కోరారు. సాగరం చెరువుకు మరమ్మతు లేదనీ, చెరువుక్రింది కాలువలను పక్కా రైతులు కలిసి పేసుకొని కనబడకుండా చేశారనీ, ఈ స్థితిలో చెరువుక్రింది భూములకు తరీపన్ను కట్టరాదనీ మెమోరాండం కోరింది.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల నిర్ణయించడానికి ఆలోచిస్తామనీ, కాలనీల నిర్మించే ఆలోచన ప్రభుత్వానికలేదనీ మంత్రి సమాధానం ఇచ్చారు.

తెనాలిషాపు గుమాస్తాల సంఘ వార్షికోత్సవం

తెనాలి, ఏప్రిల్ 23

తెనాలి బట్టల వర్తక గుమస్తాల సంఘం 17 వ వార్షికోత్సవం 14 వ తేదీన శ్రీ కొత్తపల్లి రంగారావుగారి అధ్యక్షతను జరిగింది. సంఘం కార్యదర్శి శ్రీ కంభంపాటి శాంతిప్రసాదరావుగారి నివేదిక ఆమోదించబడింది.

నూతన సంవత్సరమునకు శ్రీ బి.వి. ఎం. వి. ప్రసాద్‌గారు అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

తెనాలి రక్షకజన సేవాసంఘ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 14 వ తేదీన జరిగింది. సాయంకాలం రక్షకపేటలో శ్రీ నన్నపనేని వెంకట్రావు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

వెనుకబడిన జాతులకు ప్రభుత్వంతల పెట్టేఅన్యాయం

ఆర్థిక ప్రాతిపదికపై వెనుకబడినతనాన్ని నిర్ణయించాలన్నసాకుతో జరుగనున్న ద్రోహం

కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జాతుల విషయమై ఇటీవల ఒక ప్రకటనను చేసింది. షెడ్యూల్డు జాతులు మినహా మిగిలిన వెనుకబడిన జాతులనుకుల ప్రాతిపదికమీద కాకుండా ఆర్థిక ప్రాతిపదికమీద ప్రవర్గీకరించాలని సూచించింది. రాష్ట్రప్రభుత్వాలు కూడా యీ డైరెక్షన్‌లోనే ఆలోచిస్తున్నట్లు కన్పిస్తూవుంది. ఆంధ్రప్రభుత్వమే కేంద్రమునకు ముందుగా ఇట్టి సూచన చేసివుండవచ్చును.

షెడ్యూల్డుజాతుల వెనుకబడిన జాతులలో నే వర్గీకరణ విషయమై ప్రభుత్వ శాలమధ్యలో జరిగింది. అంటరాని వారందర్నీ షెడ్యూలు జాతులలోనను, ఆర్థికముగా, సాంఘికముగా, సాంస్కృతికముగా అడుగు పడిపోవున్నకులములను శూద్ర కులములలో కొన్నింటిని వెనుకబడే కులములలో కొన్నింటిని వెనుకబడిన జాతులుగా గుర్తించినది. వీరి అభివృద్ధికై కొన్ని ప్రత్యేక సౌకర్యములు కలుగజేసినది. ఆ కొద్ది పాటి సౌకర్యములుకూడా వీరి సంఖ్యకు దామాషాగా తగినట్లుగా యివ్వలేదు. ఇచ్చిన సౌకర్యములైనా అన్నీ అమలు పరుచలేదు. ఇవి అమలు పర్చాలని ఆందోళన జరుగుతూ వుంది.

బ్రిటిషు ప్రభుత్వంలోయు జాతీయ ప్రభుత్వం వచ్చింది. వారు చేసిన మంచికి మెచ్చుకోవడమే కాస్తా లేకుండా మన స్వాతంత్ర్య ప్రభుత్వం చేయబూనుకొంది. ఇట్టి దౌర్జన్యకు దిగే ముందు కొంత పరిశీలన చేయాలి.

వెనుకబడిన జాతుల్లో వచ్చిన ఆర్థిక సాంఘిక, సాంస్కృతికమైన మార్పులు ఏమిటి? ఎంతశాతంవచ్చాయి? ఉన్నత జాతులలో కూడా యే విధమైన మార్పులు ఎంతవరకు వచ్చాయి? కొన్ని ప్రత్యేక జాతులకు ప్రత్యేక సౌకర్యాలు ఇంకా వుండవలెనా? లేదు చేయవలెనా? అని లెక్కలు వేసి నిర్ణయించాలి. ప్రజాభిప్రాయం తీసుకొని నూతన దర్యలకు దిగాలి.

పోని షెడ్యూలర్ స్టేట్స్ గా రూపొందించుటకై ప్రభుత్వం యీ విధమైన ఆలోచన చేసినట్లయితే అది ప్రతిపాదనకాలోనే వుంది. షెడ్యూల్డు కులములు మరియు వెనుకబడిన జాతులను మాత్రమే ఆర్థిక ప్రాతిపదికమీద వెనుకబడినతనమును నిర్ణయించాలట; ఇదా! సెక్యులర్ స్టేట్ నిర్మాణం? ఇది కాదనుకుంటే? సరే మనవుండాలని ఆలోచిస్తే, ఒకటి బోధపడుతుంది.

ప్రభుత్వం చేసిన తప్పును సవరించుకొనుటకై ఇట్టి ఆలోచన చేసి వుండవచ్చును. కొన్ని ఉన్నత జాతులను వెనుకబడిన జాతులలో చేర్చిన తప్పును సవరించుకొనుటకు ఇట్టి నూతన పద్ధతి ప్రవేశపెట్టి వుండవచ్చును. ఎందుచేత నంటే, ఉన్నత జాతుల్లో కొందరికి కలిగింది సౌకర్యములు అందరికి కలిగించాలంటే ఇట్టి మార్గం కనబడాలి. ఇదీ ప్రభుత్వ ఆలోచనకు వాస్తవ కారణం. ఈ మార్పువల్ల వెనుకబడిన జాతులకు లోడ్ కలిగించిన ప్రత్యేక సౌకర్యములు రద్దుచేయుటతప్ప వేరు కాదు. వెనుకబడిన జాతులను మరింత వెనుకకు త్రోసివేయుటే కాగలదు.

వెనుకబడిన జాతులకు కూడా ఉన్నత జాతులవారితో సమముగా ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సమానత్వం కల్గింది, కుప్రాతిపదికను రద్దు చేసిన ఎడల అందరూ సంతోషించే వారే. కులతత్వాలు మతరాజకీయాలు వుండాలని అభ్యుదయ కాముకులెవరూ కోరరు. సంఘములో వున్న వాస్తవ పరిస్థితుల్ని గుర్తించకపోగా పిడివాదముతో, మతతత్వాలు పెంచుతూ పోవటం ప్రభుత్వం కర్తవ్యం కాంత నిర్వర్తించాలి. దానికి యీ దిశగా సూచనలు ప్రభుత్వం అనుసరించాలి. తర్వాత ఆర్థిక ప్రాతిపదికమీద మార్పులు చేయుటకూడా సమంజసము.

(1) కర్ణాంతర వివాహాలకు ప్రోత్సహించాలి. ఎట్టి ఫజులు లేకుండాను, కులములేకుండాను వివాహం జరగాలి. (2) కర్ణాంతర వివాహితులకు ఉద్యోగాలియ్యటంలో ప్రభుత్వం మొదటి స్థానం ఇవ్వాలి. (3) వీరి సంతానమునకు విద్యకు సెలవు 10 నూ చొప్పున రేసంగా వరకూ పోషణ అలవెన్సు ఇవ్వాలి. (4) కర్ణాంతర వివాహిత కుటుంబములకు ఉచితవిద్యా, వైద్య సౌకర్యములు కలుగజేయాలి. (5) బంధువులు, మిత్రులు, ఇండ్లస్థలములు ఉచితముగా ఇవ్వాలి. పరపతి సౌకర్యములు కలుగజేయాలి. (6) 50 సం॥ లు దాటిన వృద్ధులందరికి పెన్షన్ ఇవ్వాలి. ఈ సౌకర్యములు కలుగజేసిన యెడల బిచ్చగాళ్ళు, మతతత్వాని కూలురు జయపుటకు తోడ్పడగలదు. ఆ తర్వాత ప్రభుత్వం యేమార్పు ప్రవేశపెట్టినా జయప్రదం కాగలదు.

ఆర్థిక ప్రాతిపదికమీద వెనుకబడిన తనమును నిర్ణయించాలనే సూత్రం న్యాయమైనదే. అందరూ బలపర్చాల్సిందే. ప్రస్తుతం సమాజంలో వున్న వాస్తవ పరిస్థితులను గమనములోకి తీసుకోవాలి. వాటి లోతును పరిశీలించాలి.

వెనుకబడిన జాతుల్లోనూడా కొన్ని కులములలో కొంత శాతం ఆర్థికాభ్యున్నతి చెందినమాట వాస్తవం. అంతమాత్రాన వారుకూడా సాంఘిక సమానత్వం సాధించారనుకొనుట పొరబాటు. వీరు ఉన్నత జాతుల్లో ఆర్థికముగా వెనుకబడివున్న వారివలెకూడా ఎన్నో అవమానములకు నిత్యం గురి చేయబడుచున్నారు. ఇంక అన్ని రంగములలోను వెనుకబడివున్న వారి సంగతి వేరే చెప్పనక్కర్లేదు. ఇది అందరికీ అనుభవైకవేద్యమే.

ఈ రీతిగనే షెడ్యూల్డు జాతుల వారిలోనూడా ఆర్థికముగ, సాంస్కృతికముగ కొంత అభివృద్ధి పొందినప్పటికీ, అస్పృశ్యనిషేధదోషం వున్నప్పటికీ యెన్నో అవమానములకు గురి చేయబడుచూనే వున్నారు. అస్పృశ్యులుగానే చూడబడుచున్నారు. ఇవి నేటి సమాజములో నగ్నముగా నర్తించే వాస్తవం.

ఇట్టివా స్థవపరిస్థితులు సమాజములో వున్నప్పుడు ఆర్థిక ప్రాతిపదికమీద వెనుకబడిన తనమును నిర్ణయించాలని వెనుకబడిన జాతులకు ప్రత్యేక సౌకర్యములు రద్దుచేయాలని ఆలోచించుటం ఘోరం.

పోనీ ఉన్నతజాతులవారిలో కూడా ఆర్థిక వెనుకబాటు తనమున్నప్పుడో, వారికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక సౌకర్యములు కలుగజేయాలనుకుంటే అభ్యంతరం ఏమీలేదు. అట్టి సౌకర్యములు పొందవలసినవారు వారి కూడా కొందరు వున్నమాట వాస్తవం. ఇందుకుంటిని వీరు, వారినిలేనివారిని, పలుకుబడి వున్నవారిని, లేనివారిని అందరిని కలిపివేసినట్లయితే నష్టము వాటిలేది, అసమానులకు, ప్రభుత్వంలో పలుకుబడిలేని వారికు. కనుక యీ సూత్రమును వ్యతిరేకిస్తున్నాం.

కనుక వెనుకబడిన జాతుల ప్రజానీకం మూకుమ్మడి కార్యరంగములోకి దిగాలి. ప్రభుత్వ ఆగ్రహాన్ని నివారించగలిగేలాగున గట్టి ఆందోళన చేయాలి.

ఈ నెల 12 వ తేదీ శ్రీకాకుళం జిల్లా బూడంగిలో ఉన్నతపాఠశాల వార్షికోత్సవం జరిగింది.

కమ్యూనిస్టు నాయకుల విడుదలకు ఆందోళన

వారిని నిర్బంధించటం అకారణమని ఖండన

విజయవాడ, ఏప్రిల్ 23

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు నందుకొని డిటెన్యూల విడుదల వారోత్సవ సందర్భంలో గుంటూరు జిల్లా తుళ్ళూరు గ్రామంలో 11 న రాత్రి గ్రామ కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. తాడికొండబ్రాంచి కమ్యూనిస్టు కమిటిసభ్యులు శ్రీ గొప్పుల ఫిలిప్‌గారు సభకుఅధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమురుపల్లి శ్రీకృష్ణఎం.ఎల్.ఏ; గారు వుపన్యసించారు.

సభకు ముందు ఆ మధ్యాహ్నం శ్రీ చామర్తి సత్యనారాయణగారి అధ్యక్షతను కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో కూడా ఆయన మాట్లాడారు.

కొండపి సభలో శ్రీమతి సరళాదేవి ప్రసంగం

నెల్లూరుజిల్లా కొండపి గ్రామంలో ఏప్రిల్ 14 న శ్రీ కూనెం రామలింగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభ లో కమ్యూనిస్టు నాయకులను అకారణంగా నిర్బంధించిన ప్రభుత్వ విధానాన్ని గురించి, అధికపన్నుల భారాన్ని గురించి శ్రీమతి జి. సరళాదేవి ఉపన్యసించారు.

నాయకులను విడుదలచేయాలనీ, అధికపన్నులను రద్దుచేయాలనీ, నదీజల వివాదంలో కేంద్రం తీర్పును నిరసిస్తూ తీర్మానించారు.

తర్వాత కాజదళంవారు బుర్రకథ చెప్పారు.

కుర్నూపాపురం సభ

ఈ నెల 11 వ తేదీ హుజూరాబాదగరం తాలూకాలోని కుర్నూపాపురంలో గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చిలుకూరి రామమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. రెండు వేలమంది హాజరయిన ఈ బహిరంగసభ "ప్రజాస్వామ్యవాదులను జైళ్ళలో నిర్బంధించడం, ప్రజలపై పన్నులదాడి నడిపేటందుకు చేసిన దేశద్రోహ చేష్టలు" అని నిరసించింది. నాయకులను విడుదల చెయ్యాలనీ, అదనపు పన్నులు తొలగించాలనీ డిమాండు చేసింది.

కొనకమిట్ల సభలో శ్రీ కాశిరెడ్డి, శ్రీ గురుస్వామి రెడ్డిగార్ల ప్రసంగాలు

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా కొనకమిట్లలో 18 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ బహిరంగసభ జరిగింది. సభకు పునుగోటి లక్ష్మిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభను ప్రారంభించుతూ మాజీ శాసనసభ్యులు శ్రీ పానికొమ్ము కాశిరెడ్డిగారు, ప్రపంచములో కమ్యూనిస్టుపార్టీ ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నది వివరించారు.

తరువాత కనిగిరి శాసనసభ్యులు శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డిగారు మాట్లాడుతూ అధికపన్నుల భారంగా ప్రజల జీవనం ఎలా తారుమారవుతున్నదీ వివరించారు. కమ్యూనిస్టు నాయకుల విడుదలకై ప్రజలు ఎక్కువగా ఆందోళన చేయాలని కోరారు.

తరువాత కృష్ణాజిల్లాదళం "పల్నాటి యుద్ధం బుర్రకథ" చెప్పారు.

పుత్తూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

చిత్తూరుజిల్లా పుత్తూరు తాలూకా కాణిపాకం గ్రామంలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం 14 వ తారీఖున జరిగింది. నిర్బంధంలోయున్న కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడిచి పెట్టాలనీ, ప్రజానీకాన్ని, రైతులను దుర్భర పరిస్థితులు పోజేస్తున్న అదనపు పన్నులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తూ సమావేశం తీర్మానించింది.

పుంగనూరు

ఇటీవల పుంగనూరు పార్టీ కార్యాలయంలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. పార్టీ నాయకులను విడుదల చేయాలనీ, అధిక పన్నులు తగ్గించాలనీ తీర్మానాలు చేశారు.

పెదనందిపాడు, ఇంకొల్లు గ్రామాల సభలు

ఇటీవల పెదనందిపాడులో పర్చూరు బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. కానసభ్యులు శ్రీ నూదనగుంట సింగయ్య, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మానం రామారావు గార్లు ఉపన్యసించారు.

అధికపన్నులను తగ్గించాలనీ, కమ్యూనిస్టు డిటెన్యూలందరినీ విడుదల చేయాలనీ తీర్మానాలు చేశారు.

ఇంకొల్లు గ్రామంలో బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ ఆధ్యర్యాన శ్రీ కల్లూరి రామయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభజరిగింది. సభలో కానసభ్యులు శ్రీ శ్రీ నూదనగుంట సింగయ్య, శ్రీ పరిశెట్టి వెంకటస్వామి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దోనేపోషి, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మానం రామారావు గార్లు ఉపన్యసించారు.

అధికపన్నులను తగ్గించాలనీ, డిటెన్యూలందరినీ విడుదల చేయాలనీ సభలో తీర్మానించారు.

వ్యవధాన్నం పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశంకూడా జరిగింది.

పోడూరు సభ విజ్ఞప్తి

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా పోడూరు గ్రామంలో యీ నెల 15 వ తేదీ రాత్రి కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభకు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అల్లూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. కానసభ్యులు శ్రీ వంక సత్యనారాయణ, కానసభ్యులు శ్రీపడాల శ్యామసుందరరావు గార్లు మాట్లాడారు. శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసరాజుగారు, జేరక్షణలో కమ్యూనిస్టులు- కార్మికులు కష్టజీవులు ఏ విధంగా ముంచున్నదీ వివరించి చెప్పారు.

సంక్షిప్త వార్తలు

కాకినాడ

ఈ నెల 14 వ తేదీన కాకినాడలో తూర్పుగోదావరిజిల్లా హోమియోపాథిక్ వైద్యుల కార్మిక సమావేశం జరిగి నూతన సంవత్సర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సభకు శ్రీ డా. పెద్దిభట్ల విన సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

* * *

ఏప్రిల్ 14 న కాకినాడలో హోమియోపాథిక్ ప్రవక్త కామ్యూల్ హానిమన్ 208 వ జన్మదినోత్సవం జరిగింది. హానిమన్ హోమియో వైద్య ప్రవక్త.

తెన్నేరు

ఈ నెల 15 వ తేదీన విజయవాడ తాలూకా తెన్నేరు గ్రామం శివాలయంలో గ్రామ రక్షణ సంఘం ఏర్పడి కార్యవర్గాన్ని ఎన్నుకొంది.

ఇందుపూరుపేట

డిగోల్ నియంతృత్వానికి, గుత్తపరిశ్రమలకు ఫ్రెంచి కార్మికవర్గం సవాల్!

గని కార్మికుల మహోజ్వల పోరాటానుభవాలపై ఫ్రెంచి కమ్యూనిస్టు ప్రముఖుని వివరణ

"ఫ్రాన్స్ ప్రజా జీవనంలో కార్మికవర్గం స్థానాన్ని ఈ సమ్మె ప్రస్ఫుటం చేసింది. గుత పెట్టుబడి వర్గాల ప్రయోజనాలను పెంచే డిగోల్ వ్యక్తి స్వామ్యం అజేయమేమీ కాదని రుజువయింది. గుత్త పెట్టుబడివర్గమూ, వారికి బానటగా నిల్చే పాలక వర్గమూ మొత్తం ఫ్రెంచి శ్రామిక ప్రజానీకంయొక్క మౌలిక ప్రయోజనాలపై దాడి జరుపకుండా, గని కార్మికుల వీరోచిత పోరాటం అడ్డ గట్టింది" అంటూ ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ పాలిట్ బ్యూరో ప్రత్యామ్నాయ పథ్యులు పాల్ లారెంట్ యిటీవల 'న్యూటైమ్స్' పత్రికా విలేకరికిచ్చిన యింటర్వ్యూలో పేర్కొన్నారు.

3,28,000 మంది ఫ్రెంచి గని కార్మికులు 35 రోజులపాటు సాగించిన సుదీర్ఘ సమ్మెపోరాటం, 5 వ ఫ్రెంచి రిపబ్లిక్ చరిత్రలో కార్మికవర్గం సాగించిన మహోజ్వల వర్గ పోరాటాల్లోకెల్లా ప్రముఖమైంది. వారు తమ ప్రధానమైన కోర్కెలను సాధించుకున్నారు. ఏప్రిల్ మొదటి తేదీనుండి ఆరున్నరశాతం హెచ్చు వేతనం పొందగలిగారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ నుండి అదనంగా మరో ఆరు శాతం చేరుకు వేతనాల్లో పెరుగుదల వుంటుంది. వేతనంతోపాటే అదనంగా ఒక వారం శెలవులు, పుట్టినరోజు ఉద్యోగాల ధరత సమస్యలు పరిశీలించుటకు, వారంలో పనిగంటలను క్రమేణ తగ్గించే యేర్పాటు, మరియితర సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు జరిపేటందుకు యజమానులనూ, ప్రభుత్వాన్ని ఒప్పించడంలోనూ, యిని యిని సాధించిన విజయాలు.

ఆరునెలే గని కార్మికులకోర్కెలు చాలా సబబైనవి, న్యాయమైనవిని సర్వత్రా ప్రజామోదాన్ని పొందినవి. ఈ సుస్థిరం ఫలితంగానే, వారి పోరాటానికి మిగతా కార్మికవర్గం, సాధారణ ప్రజల సహకారం సైతం లభించింది. నిపుణులయిన పైతరగతి పనివారినూడా, కొన్ని వృత్తి నిలిపివేయజాలే ప్రభుత్వ విధానాల ఫలితంగా తమ ఉద్యోగాలకు భద్రత లేదని గుర్తించారు.

గని కార్మికుల కోర్కెలు న్యాయమయినవని అంగీకరించడానికి ప్రభుత్వానికి నెలరోజుల వ్యవధి అవసరమయింది. ఈ సమ్మె, యిలాగే కొనసాగితే, మరింతగా విషమ రాజకీయ పరిణామాలేర్పడగలవని, అప్పటికైనాని కాస్త గుర్తించలేదేమో.

గని పరిశ్రమలోని వివిధ కార్మిక సంఘాలేగాకుండా, ఈ పోరాట సందర్భంలో, సమ్మె దాడులకు ప్రలోభాండమైన జాతీయ సమైక్యతా ఉద్యమం అండగా నిల్చింది. క్యూనిస్, సోషలిస్టు యువ శక్తులతోబాటు కాథలిక్ మతాన్ని యూ యువకోద్యమం కూడా సమ్మెవారలను బలపర్చింది.

ఈ ఉజ్జ్వల పోరాటం దళంలో వ్యక్తమైన ప్రజాస్వామిక శక్తుల విస్తృతికు బలమైన పునాదిపుంది. ఈ విస్తృతి మరింతగా పుష్కలమవుతుందని విశ్వసించవచ్చు.

డిగోల్ పాలకవర్గపు నిజమైన వర్గ స్వభావం బటబయలైంది. అతను అధికారాన్ని హస్తగతం చేసుకున్న తొలి రోజులలోనే కమ్యూనిస్టుపార్టీ చేసిన నిర్వచనం ధృవపడింది.

ఆయనను "జాతిపిత"గా ప్రస్తుతిస్తూ అతని అనుచరులకు 90 శాతం వరకూ ప్రతిపక్షాన్ని ఎన్నికల్లోనూ, ఓట్లు సంపాదించిపెట్టే లోరైన్ ప్రాంతంలో సైతం డిగోల్ పలుకబడి తీవ్రంగా దెబ్బతిన్నది.

ఈ సమ్మెపోరాటం, ఫ్రెంచిరాజకీయ జీవితంపై ప్రముఖమైన ప్రభావాన్ని కల్గించింది. పరిమితమైన ఆర్థిక కోర్కెలకోసం ప్రారంభమయిన ఈ పోరాటం, రాజకీయ పోరాటంగా పరిణామం పొందింది.

సమ్మె విరమించి, తక్షణం పనులలో నిమగ్నమై ప్రవేశించవలసిందిగా డిగోల్ జారీచేసిన ఉజ్జలను కార్మికవర్గం, తమ సమ్మె హక్కు నిరాకరణగానూ, సాధారణ పౌరహక్కులపై దాడిగానూ గుర్తించి ప్రతిఘటించడం జరిగింది.

ఫ్రాన్స్ దేశానికి యూరప్ పుష్కలమార్కెట్ సభ్యత్వమూ, యూరోపు దేశాల బొగ్గు, ఉక్కు పరిశ్రమలకు సంబంధించిన పుష్కలపథకం దేనూ, యింతే విషయాలూ, వైగా ఫ్రెంచి జాతి యుప్రయోజనాలకింతగా విరోధమౌతుందనీ, ధృవపడింది

హోటల్ పనివారిపై యజమాని దౌర్జన్యం

కర్నూలు, ఏప్రిల్ 18

కర్నూలులోని వెంకటేశ్వర హోటల్ ప్రొపైయిటరు పనివారు యూనియన్‌లో చేరకుండుటకు వారిపై దౌర్జన్యాలు సాగిస్తున్నారనీ, పనివారి కోరికలను కార్మిక శాఖాధికారుల సమక్షంలో పరిష్కరించబడాలనీ- లేకపోతే ఏప్రిల్ 29 వ తేదీనుండి ఆ హోటలుముందు హోటలు కార్మికుల నిరశనప్రదర్శనం జరుపుతారనీ కర్నూలు హోటల్ వర్కర్సు యూనియన్ సమన్యాయాధికారికీ, జిల్లా అధికారులకూ తెలియపరచింది.

భద్రాచలం ఐ.ఎల్.టి.డి. కార్మిక సంఘం

భద్రాచలం, ఏప్రిల్ 12

భద్రాచలం ఐ.ఎల్.టి.డి వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ బి. చంద్రరావుగారిపై యువజన కాంగ్రెసువారు సాగించిన దుష్ప్రచారాలన్నీ పటాపంచలుగా తిరిగి ఆయన కార్యదర్శిగాగల పాత కార్యవర్గం ఎన్నికైంది.

కొత్తకమిటీ ఇది:

అధ్యక్షులు శ్రీ టి. వి. ఆర్. చంద్రం, ఉపాధ్యక్షులు: శ్రీ యం. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ బండారు చంద్రరావు, సహాయ కార్యదర్శి: శ్రీ భీమపాక రామన్న, కోశాధికారి: శ్రీ కొంగా సూర్యారావు ఇంకా 24 మంది కార్యవర్గ సభ్యులు. (వి. వి)

నాగార్జునసాగర్ జాబ్ వర్కర్సు కోర్కెలు

విజయపురి ఏప్రిల్ 22

నాగార్జున సాగరు జాబ్ వర్కర్సు ప్రథమ సమావేశం ఇటీవల ట్రేడ్ యూనియన్ ఆఫీసులో జరిగింది. శ్రీ మిట్టపల్లి శంకరయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. సత్యంగారు అధ్యక్షులుగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. కాంట్రాక్టు కార్మికుల రద్దుచేసి ఆ పనిని జాబ్‌వర్కర్లకు ఇవ్వాలనీ, డాం మెయింటెనెన్సులో కాంట్రాక్టు పద్ధతి నిర్మూలించి జాబ్‌వర్కర్లకు ఇవ్వాలనీ, జాబ్‌వర్కర్లకు గృహావసతి కల్పించాలనీ, భాంచికాలాల్సోలని డిపార్టుమెంటు పనుల్ని జాబ్‌వర్కర్లకు ఇవ్వాలని తీర్మానాలు చేశారు.

నాగార్జునసాగర్ ప్రభుత్వోద్యోగుల సంఘం

విజయపురి, ఏప్రిల్ 22

నాగార్జునసాగర్ నాల్గవ తరగతి ప్రభుత్వోద్యోగుల సంఘ ప్రథమ సమావేశం ఇటీవల హిల్ కాలనీ స్కూలులో ఆవరణలో జరిగినది. ప్రెసిడెన్ట్ ఎస్. జి. వోలు సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ హనుమంతరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సంఘాధ్యక్షులు శ్రీ రాం కనకయ్యగారు తమ సంవత్సరపు సంఘ కార్యకలాపాలు వివరించారు.

యస్. జి. ఓ. ల సంఘం సహాయ కార్యదర్శి శ్రీ దశరథరామిరెడ్డిగారు, శ్రీ మండా సత్యలింగంగార్లు ప్రసంగించారు. సంఘ కార్యదర్శి శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్ గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని లెక్కలను ఆమోదించారు.

అనంతరం శ్రీరాం కనకయ్య అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నికయింది.

కార్మిక సంఘం రిజిస్ట్రేషన్‌లో జాప్యం

విజయనగరం ఏప్రిల్ 14

విజయనగరంలో "జాక్, రైస్ అండ్ ఆయిల్ మిల్స్ వర్కర్స్ యూనియన్, అనే పేరున ఒక యూనియన్ స్థాపించి 1962 సెప్టెంబరు 17 న రిజిస్ట్రేషన్ కోసం పోయినా కాలం పున్న రిజిస్ట్రారుకు పంపించాము. కాని ఇంతవరకు పరిశీలన చేయలేదు ఏ విధమైన జాబులేదు.

ఈ నెల 12 వ తేదీన ఆయా కాలనీలవారు పాల్గొనుచున్న కూలి, యువుల ఉత్పత్తిదారుల సంఘం పాల్గొనుచున్న స్కూల్ పన్ను తొలగించాలని, పంచాయితీ 2 లక్షలకు పైగా దేశవాళీ మట్టు మీద పన్ను వేయడానికి తీర్మానించి ఆర్థిక మంత్రికి లేఖ వ్రాయడం జరిగింది. ఈ యూనియన్లలో శ్రీ పడాల రమణారావు గారి ఆధ్వర్యంలో ఈ స్కూలు రద్దుకు ఉద్యమం సాగుతున్నది.

311 వ ఆర్టికల్ సవరణ కూడదు

పోస్టల్ ఉద్యోగుల సమావేశం తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 20

ఉద్యోగులు పాత్రులకు నష్టకరంగా రాజ్యాంగచట్టం 311 వ ఆర్టికలుకు ప్రభుత్వం తేదలచిన సవరణను వదలుకోవాలని 8 వ తరగతి - పోస్టుమన్ - 4 వ తరగతి ఉద్యోగుల సంఘాల హైదరాబాద్ శాఖ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 17 న తీర్మానించింది.

అధిక ధరలు, అధిక పన్నులకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగించాలని తీర్మానించింది.

రూపాయకు కాలుగు అణాలు పెంచాలని డిమాండు చేస్తూ తీర్మానించారు.

ప్రస్తుత దుర్భర పరిస్థితుల నుండి బైటపడాలంటే పనివారికి తగినవేతనాలు కిట్టుబాటు పొందాలంటే ఫెడరేషన్ వర్కర్సు కో-ఆపరేటివ్ సొసైటీని రిజిస్టరు చేయించుకొని, ఆ సొసైటీ ద్వారా నిత్యావసరాలతో నేరుగా వ్యాపారాన్ని సాగించాలని చేశారు తీర్మానం చేశారు.

కార్మిక సంఘ ప్రతినిధులను, కమ్యూనిస్టు నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

కాజీ

ఈనెల 11 వ తేదీన కృష్ణాజిల్లా కాజీ గ్రామంలో శ్రీ తాతా ధర్మారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. కౌన్సిలు సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఆహారపదార్థాల ధరలను కంట్రోలు చెయ్యాలనీ, అధిక సమ్మెలను తగ్గించాలనీ, కాయకులను విడుదల చెయ్యాలనీ ఉద్ఘాటించారు.

కేరళ స్వర్ణకారుల పాదయాత్రాదళం

పాల్ఘాట్, ఏప్రిల్ 23

బంగారం కంట్రోలునిబంధనలవల్ల యిబ్బందులకు గురవుతున్న 16 మంది స్వర్ణకారులు కేరళ ఉత్తరభాగంనుండి పాదయాత్ర చేసుకుంటూ రాజధానికి వస్తున్నారు.

ఇక్కడ వాణిజ్య భవనంలో జరిగిన సభలో ఆ దళ నాయకుడు బంగారం కంట్రోలు నిబంధనలవల్ల ఎదురైన చిక్కులను వివరించారు.

కేరళ రాష్ట్ర తిరువనంతపురం కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకొని, తమకు వేరే ఉద్యోగ వసతి కల్పించడమని కోరుతూ ఒక మెమొరాండం సమర్పిస్తారు.

గిద్దలూరు

ఏప్రిల్ 15 వ తేదీన కర్నూలుజిల్లా గిద్దలూరులో తాలూకా భూమితనఖా బ్యాంకు ప్రారంభోత్సవం జరిగింది. ఆరు ఫిర్కాలనుండి హాజరయిన రమారమి 200 మంది రైతులకుంచి తమ పాకుల బదలాయింపు వగైరా తొమ్మిదిమందిని డైరెక్టర్లను ఎన్నుకొన్నారు.

బి.యస్.టి.యు సి. ఆధ్వర్యాన వున్న కేరళలోట్లో త్వరలో కోర్కెల దినం నూతన పద్ధతి జరుగనున్నది.

లాభాల్లో భాగంగా బోనస్ కోర్కె

మనదేశ కార్మికోద్యమ పురోగతిలో భాగంగా బోనస్‌కోర్కె రూపొందిన చరిత్రను గతవారం "కార్మికరంగం"లో ప్రచురించాం. బోనస్ కమిషనుకు ఏ. ఐ. టి. యు. సి. సమర్పించిన వివేదికలోని మరో భాగాన్ని యీరోజు యిస్తున్నాం. (సం॥)

(గతవారం తరువాయి)

యజమానులకు తమ కంపెనీలో లాభాలు వచ్చిన సందర్భంలో బోనసు లిస్తున్నారు.

లాభాలు రావడం, లేదా రాకపోవడం యజమానులు వ్యాపారంలో మూడే తెలివితేటలపై ఆధారపడి వుంటుందనే ఒక వాదంవుంది. అందువలన లాభాలు యజమాని స్వంతమే నంటూనూ "పెట్టుబడి"కి ప్రతిఫలంగా లభించేవే లాభాలంటూనూ.

యజమాని కార్మికునికి కొంత మొత్తం చెల్లించి, అతని శ్రమను తీసుకుంటాడు. అతనికి నివశించేటానికో, నెల వేతనమో చెల్లించుతాడు. అంతటితో ఆ వ్యవహారం ముగుస్తుంది. వృత్తి అయిన వెనుకతో యిక కార్మికునికి సంబంధంలేదు. ఆపనుకు యజమాని స్వంతం. ఆ పనుకు వస్తువులను అతడు లాభమైనా పొందవచ్చు, లేదా నష్టపడనూవచ్చు. యజమాని నమ్మకాన్ని కార్మికుడు భాగస్వామి కావడంలేదు కదా? ఈ ధోరణిలో వారి కాపురం సాగుతుంది.

సమకాలీన కార్మికోద్యమంలోనూ కొందరు కార్మికోద్యమ నాయకులన్నారు. మీరు పరిశ్రమ నిర్వహణలో యజమానులకూ కార్మిక వర్గానికి అన్నదమ్ములకంటి ప్రతిపత్తి వుందనీ, వుండాలనీ వాదిస్తారు. అందువలన కార్మికులకు గూడా లాభాల్లో వాటా వుండాలని వాదిస్తారు. వారు తమ యీ తర్కం ఫలితంగా ఒక విచిత్ర పరిస్థితికి జారిపోతుంటారు అస్పష్టమూ. యజమానులకు లాభాలు రానప్పుడూ, ఆర్థిక సంక్షోభాలు దాపురించినప్పుడూ, కార్మికవర్గం స్వచ్ఛందంగా తమ జీతాలలో కోత పెట్టుకోవడానికి ఒప్పుకోకపోతే, బోనసు డిమాండు చేయరాదనీ సలహా యిస్తుంటారు.

అయితే కార్మికుని శ్రమశక్తి ఎల్లప్పుడు అదనపు విలువ (అంటే లాభాన్ని) మాత్రమే సృష్టిస్తుందని అంగీకరిస్తే, మరి పరిశ్రమల్లో "నష్టాలంటూనో" కాకపోవడానికి కారణమేమిటి? ప్రశ్న వుదయిస్తుంది. పారిశ్రామిక యజమానుల ప్రకటనలో కార్మికుల్సు కీట్లలో కన్నించే "నష్టాలు" కేవలం కల్పితాలేనా? ఎల్లవేళలా కాదు.

యజమాని "శ్రమ" ద్వారా మార్కెట్లో అమ్మకానికి పెట్టినప్పుడు విలువ - ఖర్చును మించి అదనపు విలువ ప్రారంభమౌతుంది. ఆ క్రమంలో ఒక యజమాని అదనపు విలువ మరో యజమాని హస్తగతం కావడమో ఒక పరిశ్రమ అదనపు విలువ మరో పరిశ్రమకు దఖలుపడటమో జరుగుతుంది. అందువల్లనే కార్మికులంతా అదనపు విలువను వృత్తి పరిశ్రమ ఒక యజమానికి సగటుగా అదనంగా లాభాలు రాకపోయినా, మరొకరికి సగటు లాభం, మరి కొందరికి సగటు కంటే తక్కువ లాభం చేకూరడమూ జరుగుతూంటాయి.

ఈ విషయాన్ని మరింత స్పష్టం చేయడానికి ఒక చిన్న ఉదహరణ కూడా తీసుకోవచ్చు. వివిధ జీతాలు మొత్తం మంచిగా కలిగి వుండి వుండటం కార్మికులు సృష్టించే అదనపు విలువల్ని స్వంతం చేసుకుంటున్న వర్గాలు కాకి మొత్తం మంచిగా కూడా అభివృద్ధి పొందుతూనే వుండటం, కార్మికులు మొత్తంపై పేదరికానికి నిర్బంధ దారిద్ర్యంలోనికి నెట్టివేయబడుతూ వుండటంచూస్తూనే వున్నాం.

ప్రపంచ యుద్ధాలు మూడుకొట్టి ఆస్తిపాస్తులు, ప్రాణనష్టాలు అనంతంగా జరిగిన సందర్భాలలో కూడా, యజమానులు లాభాలు పొందుతూనే వున్నారు. కాటిని యుద్ధకాలత్వం అనీ సర్వసాధారణంగా వాడుతున్నారు.

అంటే, పెట్టుబడిదారుని పాత్ర పరిణామం, త్యాగం, కలిగితేటలు, దూరదృష్టి ఫలితంగానే లాభాలు వుత్పన్నమవుతున్నవనేదానికన్నా కార్మికుని శ్రమశక్తి ప్రతి దానాన్నీ సృష్టించి అదనపు విలువను వుత్పత్తిచేసే శక్తి వుంది.

మూడు సమాజంలో వుత్పత్తి పరికరాలు అభివృద్ధి చెందించుకోలేదీ యీ అదనపు విలువల వుత్పత్తికి అవకాశాలు పెంపొందుతూ వచ్చాయి.

దాసు, భూస్వామి పెట్టుబడిదారు వ్యవస్థల్లో వుత్పత్తి సాధనాల క్రమానుగతాభివృద్ధితోబాటు అదనపు విలువల వృద్ధి పెంపొందుతూ వచ్చింది.

భూస్వామి దశలో వుండిన వుత్పత్తి సంబంధాలు పూర్తిగా తమకు తామే మారిపోయి ఉత్పత్తి పరికరాలన్నీ వాటి పూర్వపు స్వంతదారుల నుండి వేరుపడి, కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైనవి. వారంతా దివసపని, నెలసరి పని కాయగా వుత్పత్తి సాధనాలు గ్రహించి యజమానులు కొలువు చేయు నారంభించారు. ప్రత్యేక భూక్తికి గాని, ఒక ప్రత్యేక యజమానికి మాత్రమే గాని వారు కట్టుబడి వుండవలసిన పరిస్థితి లేకపోయినా వుత్పత్తి సాధనాలు వారి నుండి లాగివేయబడిన దగ్గర్నుండి, అంతా కార్మికులయ్యారు. వేతనాల పద్ధతిలో శ్రమ చేయక తీరని పరిస్థితి రూపొందింది.

కార్మికుని శ్రమశక్తి మార్కెట్‌లో అమ్మకానికి పెట్టబడింది. ఆ శ్రమశక్తి, అందుకు వినియోగమయ్యే విలువలకంటే అదనంగా విలువను సృష్టిస్తున్నది. ఉత్పత్తి సాధనాల హస్తగతయజమాని ఆ అదనపు విలువను తన భుజం సంపుకున్నాడు దానికి యజమాని లాభమని పేరు పెట్టాడు.

కార్మికవర్గం లాభాల్లో తన వాటా డిమాండు చేస్తున్నదంటే, దానికి తన శ్రమ ఫలితంగా వుత్పన్నమైన మైన పరిస్థితికి జారిపోతుంటాడు అస్పష్టమూ. యజమానులకు లాభాలు రానప్పుడూ, ఆర్థిక సంక్షోభాలు దాపురించినప్పుడూ, కార్మికవర్గం స్వచ్ఛందంగా తమ జీతాలలో కోత పెట్టుకోవడానికి ఒప్పుకోకపోతే, బోనసు డిమాండు చేయరాదనీ సలహా యిస్తుంటారు.

అయితే కార్మికుని శ్రమశక్తి ఎల్లప్పుడు అదనపు విలువ (అంటే లాభాన్ని) మాత్రమే సృష్టిస్తుందని అంగీకరిస్తే, మరి పరిశ్రమల్లో "నష్టాలంటూనో" కాకపోవడానికి కారణమేమిటి? ప్రశ్న వుదయిస్తుంది. పారిశ్రామిక యజమానుల ప్రకటనలో కార్మికుల్సు కీట్లలో కన్నించే "నష్టాలు" కేవలం కల్పితాలేనా? ఎల్లవేళలా కాద

బాండుంగ్ సభ నిర్ణయాలు ఇప్పటికీ అనుసరణీయాలే!

ఆసియా - ఆఫ్రికా మహాసభలో డాక్టర్ సోకర్నో ఉద్ఘాటన

జకార్తా, ఏప్రిల్ 24

ఆసియా-ఆఫ్రికా రాజ్యాల ప్రజలు రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించినా ఇంకా ఆర్థికంగానూ, సామ్రాజ్యవాదుల పెత్తనంక్రింద బ్రతకవలసి వస్తున్నదని, అందువల్ల కి సంవత్సరాలక్రితం బాండుంగ్ మహాసభలోనిర్ణయించినట్లు ఆసియా - ఆఫ్రికాదేశాల సంఘీభావం అత్యావశ్యకమని ఇండోనేషియా అధ్యక్షుడు డా॥ సోకర్నో ఆసియా-ఆఫ్రికా పాత్రికేయుల మహాసభలో మాట్లాడుతూ అన్నారు.

సామ్రాజ్యవాద, వలసవిధాన దుష్ఫలితాలను, ఇంకా ఆసియా - ఆఫ్రికా దేశాలలోని ఎక్కువమంది అనుభవిస్తూనే ఉన్నారన్నారు.

పాత సమాజ వ్యవస్థను ఇంకా కాపాడాలనేవారికి, జారీ వ్యతిరేకులకు మధ్య ప్రధానంగా పోరాటం సాగుతున్న దన్నారు. ఈ పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవడానికి ఆసియా - ఆఫ్రికా పాత్రికేయులు కృషి చేయాలని అన్నారు.

అంతకుముందు ఆసియా - ఆఫ్రికా పాత్రికేయుల సంఘం అధ్యక్షులు మహా సభను ప్రారంభించారు.

37 దేశాలకు చెందిన 170 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు. మొత్తం 65 దేశాలకు ఆహ్వానాలు పంపారు.

డజయోటో మహాసభను ప్రారంభించారు. ప్రతినిధులంతా ఆసియా-ఆఫ్రికా సంఘీభావాన్ని పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. సమావేశ సంఘంలో మొదట కొన్ని విభేదాలు వచ్చాయని, తరువాత ఎలాగో సర్దుబాటయ్యాయని అన్నారు.

మిగ్ ఫ్యాక్టరీలపై నిపుణుల నివేదిక

వెల్లడించడానికి మంత్రి నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

నాసిక్‌లోనూ, కోరాపుట్‌లోనూ సోవియట్ సహకారంతో నిర్మించే మిగ్ విమానాల ఫ్యాక్టరీలకు సంబంధించిన సోవియట్ నిపుణుల నివేదికలోని అంశాలను దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రకటించడానికి వీలులేదని రక్షణ ఉత్పత్తిశాఖలమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిచ్చారు.

469 మంది యుద్ధ ఖైదీల విడుదల

మే 1 న జరుగవచ్చని రాజధానిలో వూహ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

చైనా ఆధీనంలో వున్న యుద్ధఖైదీలలో మరో 469 మందిని మే ఒకటవ తేదీన విడుదల చేస్తారని యిద్దరు భారతీయులన్నారు.

ఇంతవరకు 181 మందిని మొదటి జట్టులోనూ, 146 మందిని రెండవజట్టులోనూ చైనావారు విడుదల చేశారు.

ఆరబ్ దేశాల సమాఖ్యకు భారత్ స్వాగతం

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఆరబ్ రిపబ్లిక్, ఇరాక్, సిరియాలతో నూతన సమాఖ్య ఏర్పడటం, ఆరబ్ ప్రజల ఆశయాలకు అనుగుణంగా వుందనీ, ఆరబ్ సమాఖ్య ఆవతరణకు భారత ప్రభుత్వం స్వాగతమిస్తున్నదనీ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు లోక్‌సభకు ప్రకటించారు.

భారతప్రభుత్వానికి ఆరబ్ యితరులతో మైత్రీపూర్వక సంబంధాలు గలిగిన ఆసియా ఖండంలోని యీ ప్రాంతంలో శాంతి, రాజకీయ సుస్థిరత యేర్పడుచుండటం సంతోషకరమైన విషయమనీ ఆయన అన్నారు.

విజయవాడలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ పోటీ

విజయవాడ, ఏప్రిల్ 23

కృష్ణాజిల్లారక్షణసంఘంఆధ్వర్యాన నేటి సాయంత్రం యిక్కడ ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుకూ, సిటీ పోలీసు లైన్స్, హైదరాబాద్ జట్టుకూ ఎగ్జిబిషను ఫుట్‌బాల్‌పోటీ జరిగింది. ఆంధ్రప్రదేశ్ పో॥జట్టు ఒక గోలు తేడాతో నెగ్గింది. (సి. సి.)

కెనడా ప్రధానిగా పియర్సన్ పదవీ స్వీకారం

ఒటావా, ఏప్రిల్ 23

కెనడా కొత్త ప్రధానిగా లెస్టర్ పియర్సన్ నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం జరిగిన వెంటనే ఆయన తన మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటుచేశారు.

పార్లమెంట్ విదేశాంగమంత్రిగానూ, రక్షణశాఖ మంత్రిగా పార్లమెంటరీ నియమితులయ్యారు.

'అధికార భాషా సమస్యపై దేశానికి రాజబాట చూపండి'

లోక్‌సభలో అధికారభాషా బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ హోంమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భాషా సమస్య జాతీయ సమస్య గనుక ఇక్కడ మనం జరిపే చర్చలద్వారా ఒకభాషకు, మరో భాషకు మధ్య విద్వేషం పెంచినట్లయితే, అది దురదృష్టకర సంఘటన కాగలదని, ఈ సమస్యపై పక్షమమైన బాట చూపగలిగితే, దేశం యావత్తు దానికి ఆమోదం తెల్పగలదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభలో అధికార భాషా బిల్లును చర్చకు ప్రవేశపెడుతూ విజ్ఞప్తి చేశారు.

1965 తర్వాతకూడా ఇంగ్లీషును అధికార వ్యవహారాలకు వినియోగించుకొనే నిమిత్తం ప్రవేశపెట్టబడే ఈ బిల్లును సభ్యులు విశాలదృక్పథంతో పరిశీలించాలనికూడా శ్రీ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

భాషా సమస్యపై హిందీ, హిందీయేతర ప్రాంతాల సభ్యులకు నిష్పక్షాభిప్రాయాలున్న విషయం తనకు తెలుసునని, తాను ఈ సమస్యపైల విశేషాలకు తక్కువ అందజేయటంలేదని అన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన సభ్యులతో జరిపిన సమాలోచనలవల్ల అందరూ సద్దుబాటు ధోరణి ప్రదర్శించినట్లు తనకు తోచిందని, అందరూ హిందీయే అధికారభాషగా ఉండాలని అంగీకరించారని శ్రీ శాస్త్రి తేల్చారు.

ఈ సందర్భంలో హిందీభాషాభిమానులు, అలాగే ఇంగ్లీషుభాషాభిమానులు శ్రీ శాస్త్రి ప్రసంగాన్ని తరచు అడ్డుగొనడంతో, స్పీకర్ వారిని ఒకానొకదశలో జాగరూకతతో వ్యవహరించాలని హెచ్చరిక చేయవలసి వచ్చింది. సభలో జటిలమైన సమస్యను చర్చించు తున్నందున సభ్యులు విచక్షణా పూర్వకంగా వర్తించాలని హెచ్చరించారు.

కొన్ని రాజ్యాంగ సంబంధమైన హామీలనుగ ఈ బిల్లు ఉల్లంఘిస్తున్నదను కల్ల బిల్లును చర్చకు ప్రవేశపెట్టడానికి ఆర్. యస్. పి. సభ్యుడు శ్రీ త్రిదీబ్ కుమార్ చౌధురి, శ్రీ యస్. ఎన్. త్రిపాఠి (జనసంఘ్) మరికొందరు అభ్యంతరం చెప్పారు. స్పీకర్ ఈ అభ్యంతరాలన్నింటిని త్రోసిపుచ్చారు.

శ్రీ శాస్త్రి అడ్డంకుల మధ్య కొనసాగుతూ ప్రసంగం కొనసాగిస్తూ, హిందీతోపాటు ఇంగ్లీషుకూడా అధికార వ్యవహారాలలో వినియోగించబడాలనే ప్రధానమంత్రి మూల ఉద్దేశాలు బిల్లులో పొందుపరచబడ్డాయని చెప్పారు.

హిందీ వినియోగంలో జరిగిన అభివృద్ధినిపరిశీలించడానికై నియమించబడే కమిటీలో అన్ని భాషల ప్రతినిధులకు (ప్రాతినిధ్యం ఇవ్వబడుతుందని, కమిటీ నివేదిక పార్లమెంటులో దర్శింపబడి, అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు కోరిందబడిన మీదట శ్రీ, రాష్ట్రపతి పరిశీలనకు నివేదింపబడుతుందని హోంమంత్రి సభకు హామీ యిచ్చారు.

హిందీ తెలియనంతకూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకానికి ఎవరికీ ఎలాంటి ఆటంకం కలగనీయకుండా అయన హామీ యిచ్చారు.

చట్టం అమలు జరపబడిన పిమ్మట కూడా సుప్రీంకోర్టులోనూ, హైకోర్టులలోనూ, జిల్లా కోర్టులలోనూ ఇంగ్లీషును ఇకముందుకూడా వాడుకుంటూరని అయితే చట్టాలకు సంబంధించిన అధికార గ్రంథాలు హిందీలో తప్పనిసరిగా తయారు చేయబడాలనే నిబంధన మాత్రం ఈ బిల్లులో పొందుపరచబడుతుందని అయన అన్నారు.

1965 తర్వాత రాజ్యాంగ, అధికార వ్యవహారాలలోనేగాక, అంతర్రాష్ట్రీయ సంబంధాలు నెరపుటలోనే విషయంలోనేగాక, అలాగే కేంద్ర రాజ్యాంగసంస్థల లోనూ, జిల్లా కోర్టులు తమతీర్పులలోనూ ఇంగ్లీషును ఇకముందుకూడా వాడుకుంటూరని అయితే చట్టాలకు సంబంధించిన అధికార గ్రంథాలు హిందీలో తప్పనిసరిగా తయారు చేయబడాలనే నిబంధన మాత్రం ఈ బిల్లులో పొందుపరచబడుతుందని అయన అన్నారు.

1965 తర్వాత రాజ్యాంగ, అధికార వ్యవహారాలలోనేగాక, అంతర్రాష్ట్రీయ సంబంధాలు నెరపుటలోనే విషయంలోనేగాక, అలాగే కేంద్ర రాజ్యాంగసంస్థల వ్యవహారాలలోనేగాక, పార్లమెంటు వ్యవహారాలలో ఇంగ్లీషును వినియోగించుటలోనే విషయంలోనేగాక ఎలాంటి నిర్బంధాలు ఉండబోవని కూడా శ్రీ శాస్త్రి స్పష్టంగా అయితే హిందీ క్రమక్రమంగా వినియోగించబడుతుందని చెప్పారు.

భాషాబిల్లు ప్రతి దహన ప్రయత్నం

పార్లమెంటు హాలులో జనసంఘ్ సభ్యుని చర్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ప్రస్తుతం చర్చించబడుతున్న భాషా బిల్లు ప్రతి కాపీ దానిని పార్లమెంటు భవనంలోని మధ్యహాలులో కాల్చివేయడానికి లోక్‌సభలోని జనసంఘం సభ్యులు శ్రీ ప్యారేలాల్ రామేశ్వరానంద నేడు తలపెట్టిన ప్రయత్నాన్ని పార్లమెంటు భద్రతాశాఖ అధికారులు బోయ్యం కల్పించుకొని నిరోధించారు.

శ్రీ ప్యారేలాల్ రామేశ్వరానంద ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడుండి బహిష్కరింపబడి వున్నారు.

ఈరోజు లోక్‌సభ సమావేశం కాగానే అయన భాషాబిల్లు ప్రతి కాపీ దానిని తెచ్చి అందరూచూడు దగ్గరచేయడానికి పూనుకున్నారు. ఈ దింత దృశ్యం చూడడానికి పార్లమెంటు సభ్యులు చాలామంది పోగయ్యారు.

పార్లమెంటు భవన భద్రతశాఖ అధికారులు, అయనకు నచ్చజెప్పడానికి ప్రయత్నించినా అయన వినిపించుకోకుండా హాలునకుం దాన్ని యేర్పాటు చేయడంలో నిరుత్సాహపరచారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, మహావీర్ త్యాగి మొదలయిన సభ్యులు కూడా అయనకు నచ్చజెప్పడానికి ప్రయత్నించారు.

అక్కడకు చేరిన కొందరు సభ్యులు స్వాధీనపరచుకున్న హాలు సామగ్రిని బలవంతంగా తీసుకొని వెళ్ళిపోయారు.

అంతకుముందు అయన అక్కడ చేరిన సభ్యులు నుద్దేశించి తాను పార్లమెంటును కుక్కివేయ తలపెట్టానని, భారత ప్రజలపై శాస్త్రీకులు ఆంగ్ల భాషను రుద్దడానికి ప్రయత్నిస్తున్నందుకు ప్రాయశ్చిత్తంగా తాను కార్యం తలపెట్టానని అయన వివరించారు.

ప్రధాని నెహ్రూ అలహాబాద్ పర్యటన

అల్లాహాబాద్, ఏప్రిల్ 23

ప్రధాని నెహ్రూ ఏప్రిల్ 26 వ తేదీన అలహాబాద్ వస్తున్నారు.

అలహాబాద్ కాలేజీలో జరిగే అలహాబాద్ జిల్లా అత్యవసర కమిటీ సమావేశంలో మాట్లాడతారు. తర్వాత అలహాబాద్ గ్రామంలో జరిగే బహిరంగ సభలో మాట్లాడతారు.

అదేరోజు సాయంత్రం కమలా నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్‌లోని సరోజినీనాయుడు శిక్షణ కళాశాలకు శంకుస్థాపన చేస్తారు.

కీన్యాలో కానుపార్టీకి వ్యతిరేకంగా అభివృద్ధి నిరోధక కూటమి

నైరోబీ, ఏప్రిల్ 23

కీన్యాలో స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకై వచ్చేమాసంలో జనరల్ ఎన్నికలు జరగనున్నాయి.

ఈ ఎన్నికల్లో జోమో కెన్యట్టా నాయకత్వంక్రింద ఉన్న కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (కాను) లో కలిసివున్నదుగా పోటీచేయడానికి తానుసేరం కాదలచుకున్నామని 'కీన్యా ఆఫ్రికన్ డెమోక్రాటిక్ యూనియన్' (కాదు), ఆఫ్రికన్ పీపుల్స్ పార్టీ, బాయకులు నేడొక ప్రకటన జేశాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూస్తామనికూడా వీరన్నారు.

బంగారం దొంగ రవాణా తగ్గిందని శ్రీ మొరార్జీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బంగారం కంట్రోలు నిబంధనలు అమలులోకి వచ్చిన తరువాత బంగారం దొంగరవాణా "తగినంతగా" తగ్గిందని రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి సమాధానమిచ్చారు.

అంతర్జాతీయ ధరకంటే భారతదేశంలోని ఇప్పటి బంగారం ధర హెచ్చుగా ఉందని సభవారికి ఉపమంత్రి బి. ఆర్. భగత్ తెలియజేశారు.

బంగారం ధర తగ్గించడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవలసి వుందనిశ్రీ బి. డి. కోట్రికజే ప్రశ్నించారు.

ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను మందిపడం సాధ్యం కాదని శ్రీ భగత్ సమాధానమిచ్చారు.

1917 ఆగస్టు 29వ బంగారపు ధర 10 గ్రాములకు 129 రూపాయలు 90 నయాపైసలు ఉందని, యీ సంవత్సరం జనవరిలో 10 గ్రాములకు 104 రూపాయిలు 80 నయాపైసలు ఉందని మరో ప్రశ్నకు శ్రీ భగత్ సమాధానమిచ్చారు.

ఆరోగ్య విద్యాపథకాలకు అత్యవసర పరిస్థితులు అడ్డురాకూడదు: ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

అత్యవసర పరిస్థితివల్ల ఏర్పడ్డ ఒత్తిడి ఫలితంగా ఆరోగ్య, విద్యారంగాలలోని పనికి భంగం కలగరాదని ప్రసంవ ఆరోగ్య సమాఖ్య, ప్రాంతీయ కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రధాని నెహ్రూ అన్నారు.

అత్యవసర పరిస్థితి ఉన్నంత మాత్రాన ఆరోగ్య, విద్యాభివృద్ధికరణ ప్రాధాన్యతను విస్మరించటం తగదనే తన అభిప్రాయమని, ఆర్థికాభివృద్ధిలో పాటు తగ్గ రంగంగాలలో అభివృద్ధిని సాధించాలని అన్నారు.

అంతకు ముందు కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ అతిథులకు స్వాగతం చెబుతూ, రక్షణశక్తి అభివృద్ధికి, ఆరోగ్యాభివృద్ధి ముఖ్యమన్న సంగతిని ఛాలామంది విస్మరిస్తున్నారని అన్నారు.

భారతదేశం, ప్రపంచ ఆరోగ్య సమాఖ్యతో మొదటినుండి సంబంధం కలిగి ఉన్నదని ఆయన అన్నారు.

ఈ కార్యాలయాన్ని కొత్తగా వివిధ కార్యాలయాలు కడుతున్న 'ఇంద్రప్రస్థ ఎస్టేట్' ప్రాంతంలో నిర్మించారు.

(ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్యసమాఖ్య (ప్రాంతీయ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించే అవకాశం తనకు కల్గనందుకు సంతోషిస్తున్నారు అన్నారు.

విశ్వరాజ్య సమితిసంతో ఉద్భవించిన సంస్థలలో ఆరోగ్య సమాఖ్య ప్రధానమయినదని, ఆసంస్థనికి ఎటువంటి ఆటంకాలు కలగరాదని తాను కోరుకున్నానన్నారు.

విశ్వరాజ్య సమితి, ప్రపంచ ఆరోగ్య సమితివంటి సంస్థలు ఇప్పటికే ఎంతో మంది పనిని చేశాయని, అలాగే ఇకముందు కూడా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, వివిధ దేశాల మధ్య సహకార భావాన్ని పెంపొందించడానికి తోడ్పడాలని కోరారు.

ఇటువంటి సంస్థల సహకారం ఆసియా, ఆఫ్రికా దేశాల అభివృద్ధికి ఎంతయినా అవసరమని అన్నారు.

భారతదేశంలో ముక్కు తేలుకు నీళ్ళు, శిశుసంక్షేమాభివృద్ధి అవసరం ఎంతయినా వుందని అన్నారు.

నెహ్రూ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

ఖండగానే అంటుకునిరవవగా శ్రీ బ్రిజ్ బాబాల్ గళాన.

లోక్‌సభలో భాషలబిల్లును ప్రవేశపెట్టినపుడు కొంతమంది సభ్యులు ప్రవర్తనను శ్రీ నెహ్రూ నిశితంగా ఖండించారు. "వారి ప్రవర్తన చాలా అసాధారణంగా, అసహనంగా నాకు తోచింది. ప్రారంభంలోనే యిలా జరగడం ఏమిటా అనాలేదు. స్పీకరు తర్వాత తీసుకోవలసి వచ్చింది." అనికూడా అన్నారు. ఆవర్య, చేసుకుని ప్రవర్తించిన ఆ సభ్యులపై కొంత ప్రభావాన్ని కలుగచేస్తుందని ఆశిస్తున్నానన్నారు. వారా విధంగా చేయడం వలన, హిందీకి భారతదేశంలో ఏ ఒక్కరూ చేయనంత అపచారాన్ని వారు చేశారు. వారా విధంగా ప్రవర్తిస్తే, హిందీ వాదానికి జవాబు చెప్పడం సమస్యగా కాదని అయన అన్నారు.

నిన్న ఈ సభలో ఒక సభ్యుడు (స్వామి రామేశ్వరానంద్) అసాధారణంగా ప్రవర్తించారని, పార్లమెంటూ ప్రజాస్వామ్యం అంటే ఆ సభ్యునికి రవ్వంతయినా తెలిసినట్లు తేదని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశపు ప్రజలపైనా పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తుందని, వారి కార్యకలాపాలకు సాధనమనీ శ్రీ నెహ్రూ చెప్పారు. "ఏ భాషయినా కానీయండి. కాని భాష పేరున ప్రజా స్వామ్యాన్ని, ప్రతిదానీ పాడుచేసే ఇట్టి ప్రవర్తన కానీయం తేదు." అని శ్రీ నెహ్రూ కోపంగా అన్నారు.

బిల్లుపై సభలో నిన్న జరిగిన ప్రసంగాలను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ, ఆ ప్రసంగాలు మొత్తంగా పార్లమెంటరీ సాంప్రదాయాని కనుగుణంగానే వున్నాయని, ఇకపుడు చెప్పేదానితో మనం ఏకీభవించక పోయినా వినడం అందరికీ మంచిదని అయన అన్నారు.

ప్రధాని నెహ్రూ, కిషోరీలాల్ ఘుర్లీ, పటేల్ గోవిందదాస్ ఉపన్యాసాలను ప్రస్తావించి, వారి మాటలను తాను ఆహ్వానిస్తున్నానన్నారు. కాని, ప్రొఫెసర్ ఆంథోని ఉపన్యాస ధోరణి ఏమంత బాగుండలేదని, అయన ధోరణి భాషా బిల్లును పరిశీలించడానికి అనువైనదిగా కన్పించలేదని అన్నారు. ఆంథోని ఏమని తలచినా తానిచ్చిన హామీలకు నిలబడతానని చెప్పారు.

అయన తన ప్రసంగంలో ఆంథోని వాదనలను పూర్తిగా ఖండించారు. బయటి ప్రపంచంతో సంబంధాలు పెట్టుకోవటం ఆంథోనికి అనవసరమని సలహా చెప్పారు.

బిల్లును పార్లమెంటులో ఒక గ్రూపు ఓట్లతో ఆమోదింపజేసే సమస్య తేదన్నారు. అలా జరగటమంటే అర్థం పార్లమెంటు అధికారాలను కుంటింపచేయటమేనని చెప్పారు. కాని విశ్వాసాలు నిలబెట్టుకోవటానికి తీసుకోవలసింది భవిష్యత్‌లోనని చెప్పారు.

'వచ్చును' 'వలయును' అనే మాటల కోసం పడుతున్న తగాదాను ప్రస్తావించి ఇంగ్లీషు భాషలో 'వచ్చు' అనే మాటను సర్వ సాధారణంగా వాడతారని చెప్పారు. 'వచ్చును' అనే మాటకో 'దరగకపోవచ్చును' అనేఅర్థం తీసుకోవటం బాగుండలేదన్నారు.

ఆంథోని: అది జాతీయ అర్థం.

నెహ్రూ: అయితే జాతీయమేనేదానిని అంగీకరించటం లేదు.

ఆంథోని: మీరు జాతీయార్థంతో ఏకీభవించటం లేదన్నమాట.

నెహ్రూ: ఈ విషయంలో జాతీయతలేదు. మీ యిష్టమే అర్థం ఇక్కడ కల్పించడం. జాతీయార్థం ఆటంకం తొలగించడానికి! ఎలా లక్ష్యం నెరవేరుతుందనే నా అభిప్రాయం.

కరాచీ సంప్రదింపుల్లో బ్రిటన్, అమెరికాల జోక్యంలేదట

కరాచి, ఏప్రిల్ 23

భారత, పాకిస్థాన్ దేశాల మధ్య కరాచీలో జరిగిన సంప్రదింపుల సందర్భంలో జరిగిన దానికి భిన్నంగా యీ పాక్ బ్రిటిష్ - అమెరికన్ వర్గాల వారి జోక్యం లేకపోవడానికి యిప్పటి రాజకీయ పరిణామాలు ప్రాముఖ్యతనిస్తున్నాయి.

కరాచీలోని బ్రిటిష్ హైకమిషనర్ గాని, అమెరికా రాయబారి గాని యీ పాక్ భారతప్రతినిధివర్గ నాయకుని ప్రత్యేకించి కలుసుకోనప్పటికీ వారి ప్రత్యేకత చేస్తూనే వుంటారు.

పాత్రికేయుల రెండవ వేతన సంఘం ఏర్పాటులో జాప్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

పాత్రికేయుల రెండవ వేతనాల సంఘం ఏర్పాటుకు అవసరమైన వివిధ చర్యలను తీసుకోవడానికి మరికొంత కాలం పట్టగలదని కేంద్ర ప్రభుత్వ కార్మిక ఉద్యోగసంబంధాలశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ నేడు రాజ్యసభలో యం. పి. భార్గవ ప్రశ్నకు జవాబు చెప్పారు.

అఖిల భారత పాత్రికేయుల సమాఖ్య మెమోరాండంతో సంప్రదింపులు జరిపి పుచ్చుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయన తెలియజేశారు.

గుంటూరు విశేషాలు

గుంటూరు, ఏప్రిల్ 23

గుంటూరు హిందూ బహుళార్థ సాధక పాఠశాల విద్యార్థి సంఘం వార్షికోత్సవాలు ఈనెల 16 న జరిగాయి. ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణగారు అధ్యక్షత వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామమూర్తిగారు స్వాగతమిచ్చారు.

శ్రీ అనుభవానందస్వామి, మూలాపేట త్యాగిరాజానందగార్లు ప్రసంగించారు.

శ్రీ ఏలా ఆంజనేయులు గారు బహుమతులు పంచిపెట్టారు. తర్వాత వినోద కార్యక్రమాలు జరిగాయి.

పట్టాభిపురం హైస్కూలు విద్యార్థి సంఘ వార్షికోత్సవం

గుంటూరు పట్టాభిపురం హైస్కూలు విద్యార్థి సంఘ వార్షికోత్సవానికి కూడా ప్రాంతీయ విద్యాశాఖా డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణగారు అధ్యక్షత వహించారు.

శ్రీ అనుకేంద్ర ప్రసంగించారు. శ్రీ ఏలా ఆంజనేయులుగారు బహుమతులు పంచిపెట్టారు. వినోద కార్యక్రమాలు జరిగాయి. (సి. సి.)

పాలకొల్లు మున్సిపల్ కమిషనర్‌పై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన

పాలకొల్లు, ఏప్రిల్ 23

పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లు మున్సిపల్ కమిషనర్, పట్టణ ఆరోగ్య విషయం లోనూ, (పశలయిందు, ప్రజా ప్రతినిధులయందు చాలా నిర్లక్ష్యంగానూ, అగౌరవంగానూ, వ్యవహరిస్తున్నందున, వారి కార్యకలాపాలపై విచారణచేసి, తగు కార్యతీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరవలసిన ఒక తీర్మానాన్ని మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ మూలెం వరసింహమూర్తి, వైశ్యశ్రీ చోడిశెట్టి సూర్యారావుగారికి అందజేశారు.

అందులో క్రింది కారణాలు ఉదహరించబడ్డాయి:

మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు హెడ్‌మాస్టరు తన క్లాసులో జరిపిన అస్పృశ్యతపరమైన పరీక్షా పేపర్లు దిద్దకుండానే, వాటిని ఒక కిరాణాకొట్టు వ్యాపారస్తునికిఅమ్మివేసిన తెలుపుతూ కిరాణా కొట్టువారు తెచ్చిన పరీక్షా పేపర్లు ప్రత్యక్షంగా కమిషనరుకు చూపించబడ్డాయి. కొంటు దేశాలకు నిజిట్ చేసి, దర్యతీసుకోవలసిందిగా కోరినప్పటికీ, ఆ విషయం డి. ఇ. ఓ., డి. ఐ. లకు రిపోర్టు చేసుకోమని చెప్పి బాధ్యతారహితంగా ప్రవర్తించారు.

పట్టణ పారిశుద్ధ్యం విషయంలో కౌన్సిలర్ తీర్మానం చేసినా, ప్రజలు పిటీషన్లు పెట్టినా, ఏమీకార్య తీసుకోలేదు. కొత్తపేట, రామారావు పేటలలోపున్న డ్రయిన్లకు నీరు పారుదల లేక, నిల్వయుండి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం కల్గుతుంది. ఆ పేటలలో నీటి పారుదల జరిగేటట్లు చేయమని కౌన్సిల్ తీర్మానిస్తే, ఆ తీర్మానాన్ని అధులు అనుపలేదు. పరిగణా వున్న కూలీలను మార్చించి, ఆ పేటలలో ఆరోగ్య పరిస్థితిని నిర్లక్ష్యం చేశారు. ఆ విధంగా కౌన్సిల్ తీర్మానాన్ని అగౌరవపర్చారు.

ఈ విధంగా 10 అంశములతో కూడిన యీ అవిశ్వాస ప్రతిపాదనపై యీ నెలాఖరులోగా చర్చ జరగవలదని తెలుస్తోంది. (సి. సి.)

దాదాపు కాశ్మీర్ యావత్తు పాకిస్తాన్‌కు కావాలట

కరాచీ చర్చల్లో పాకిస్తాన్ వైఖరి

కరాచీ, ఏప్రిల్ 24

కాశ్మీరులోని ఒకటన్నర జిలాలు మినహాయించి మిగతా కాశ్మీర్ రాష్ట్రమంతటిని ధారాదత్తం జేసినట్లయితే జనవాక్య సేకరణద్వారా కాశ్మీర్‌సమస్యను పరిష్కరించాలనేతమచాదాన్ని వదులుకోడానికి పాకిస్తాన్‌సిద్ధమైనట్లు నేడక్కడతెలియవచ్చింది.

ఉభయదేశాలు సూచించిన సరిహద్దు రేఖల మధ్య విశాలమైనఅభూతరిఇంకా అలాగే నిల్చివున్నదని, అందువల్ల, కరాచీలో జరిగిన మూడవప్రభుత్వ చర్చలు మొదట ఆశలూరించి చివరకు అంతమైన దశలోనే ప్రస్తుతం జరుగుతున్న చర్చలు కూడా ఆగిపోవచ్చని తాజా పరిణామాలవల్ల వ్యక్తమవుతున్నది.

రెండుదేశాల ప్రతినిధివర్గాల నాయకులు సర్దార్ స్వరణ్‌సింగ్, భుట్టోలు ఉదయం దాదాపు 90 నిమిషాలు, సాయంత్రం 45 నిమిషాలు సమావేశమయ్యారు. వారికి సలహాకుని సలహా దాన్లు ఈ చర్చలలో తోడ్పడ్డారు.

చర్చలు తిరిగి రేపు ఉదయం 11 గంటలకు కొనసాగుతాయి.

జమ్ము, కాశ్మీరు రాష్ట్రానికి చెందిన ప్రత్యేక భాగంమీదకాని, కాశ్మీరులోయమీదప్రత్యేకంగా గాని నేడు జరిగిన భారత - పాక్ సంభాషణలలో చర్చలు కేంద్రీకరించబడేవని విశ్వసనీయ వర్గాలవారు నేడన్నారు.

న్యూఢిల్లీలో జరిగిన రెండవదఫా చర్చలలో వివరించిన సూత్రాల ప్రాతిపదికగా ముఖ్యంగా ఉభయ ప్రతినిధి వర్గాల వాదనలమీద చర్చ లుసాగాయి.

మత ప్రసక్తిలేని రాజకీయ పరిష్కారాన్ని సాధించాలని, ఆర్థిక చిక్కులు, పరిపాలనా ఇబ్బందులు సాధ్యమయినంత తక్కువగా ఏర్పడే విధంగా "హేతుయుక్తంగా భౌగోళికసన్నిహితత్వం" జరగాలని భారతదేశం కోరుతూంది.

మత ప్రాతిపదికమీద జనాభాను గణనలోకి తీసుకోవాలని, పూర్వాపరం, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యాను, ఆ ప్రాంతాల ప్రజల కోర్కెలను అనుసరించి పరిష్కారం ఉండాలని పాకిస్తాన్ కోరుతూంది.

కేవలధాన సంభాషణలు జరిగేది, లేనిది కేవలగాని ఎల్లుండిగాని నిర్ణయింపబడుతుందని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

కొత్త విషయాన్ని దేన్ని చర్చించలేదని, జమ్ము, కాశ్మీరువిషయ సంభాషణలు పొగాయని మరొక ప్రశ్నకు అయన సమాధానమిచ్చారు.

రాజకీయ పరిష్కారానికి భారతదేశం కొత్త ప్రతిపాదనలలో ఏయే విషయాలపోయినప్పటికీ, అటు పరిష్కారానికాను ప్రతిపాదించే ఏ సూచనలనైనా ఆలోచించడానికి సిద్ధంగా ఉందని అధికారవర్గాలవారన్నారు.

అరవదఫా సంభాషణలను గురించి నిర్ణయించేముందు 'తగినంత అభివృద్ధి" సాధించవలసిందని భుట్టో అన్నప్పటికీ, ఏడవదఫా సంభాషణలు జరిగే అవకాశం ఉందని పాకిస్తాన్ వర్గాలవారంటున్నారు.

మొంటోపు సంబంధించిన విషయాలపై సంభాషణలు జరుపుటకు అవకాశం విదేశాంగ మంత్రి డీకన్‌స్కూ, బిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్‌కు పాకిస్తాన్ పక్ష సందర్భంలో భారత - పాక్ సంభాషణలు విఫలమవ్వడం పాకిస్తాన్‌కు ఇష్టంలేదని యీ వర్గాలవారు అంటున్నారు.

పరిష్కారానికి ఏమాత్రం అవకాశం ఉన్నప్పటికీ సంభాషణలు సాగించాలని ఉభయదేశాల అభిప్రాయం పడుతున్నప్పుడూ దీని అంటున్నారు.

మొంటోపు సంబంధించిన విషయాలపై సంభాషణలు జరుపుటకు అవకాశం విదేశాంగ మంత్రి డీకన్‌స్కూ, బిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్‌కు పాకిస్తాన్ పక్ష సందర్భంలో భారత - పాక్ సంభాషణలు విఫలమవ్వడం పాకిస్తాన్‌కు ఇష్టంలేదని యీ వర్గాలవ

ఆంధ్రలో కాంగ్రెసు ముఠా తగవులు

సంజీవరెడ్డి నాయకత్వానికి వ్యతిరేకంగా సంజీవయ్య గ్రూపు సన్నాహాలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 22

ప్రదేశ్ కాంగ్రెసులోవున్న ముఠా తగాదాలు నెమ్మదిగానైనా నిశ్చయంగా వానాటికి తీవ్రమవుతున్నాయి. నీవా నీనా అనే విషయం రెండు ముఠాలూ తేల్చుకొనే దశకు త్వరలోనే రాబోతున్నాయి.

ఇందులో ఒక ముఠా ముఖ్యమంత్రికి, రెండో ముఠా కాంగ్రెసు అధ్యక్షునికి విధేయతను లిగివున్నాయి.

ఇటీవల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యతోకలసి కోస్తాజిల్లాల్లో జరిపిన పర్యటనకు కొంత ప్రాధాన్యత లేకపోలేదు. వారితో పాటు వారి ముఠాకే చెందిన వి. వి. రాజా, పెమ్మరాజు వెంకట్రావు తదితరులు కూడా వెంట పర్యటించారు.

కేండిటేసా సంజీవయ్య, కొత్త రఘురామయ్యగార్లు ఆంధ్రలో కొన్ని ప్రాంతాలలో పర్యటించడంతోబటు పరాంగ్రెసు శాసనసభా పార్టీలోని తదు గ్రూపుకు చెందినవారికి ఉత్సాహం కలిగిందనీ, దాని ఫలితంగానే పార్టీ కార్యవర్గ ఎన్నికల సందర్భంలో పార్టీ కాయకుడు పరిగా వ్యవహరించడలేదనే అధిష్ఠాన వర్గానికి ఫిర్యాదు చేయడానికి ధైర్యంకూడా వారికి కలిగిందనిఆవర్గాల వారు అంటున్నారు.

• పర్యటన అనంతరం శ్రీ సంజీవయ్య రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారిని పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. రామేశ్వరరావు పరుత్రంలో కలుసుకొని మంతనాలాడారు. శాసనసభలోని ప్రస్తుత కాంగ్రెసు నాయకత్వాన్ని పడగొట్టడానికి తీసుకోవలసిన దర్యాప్తులను గురించి వారు వివరంగా చర్చించినట్లు తెలుస్తోంది.

కాంగ్రెసు శాసనసభాపార్టీ కార్యవర్గానికి ఇటీవల జరిగిన ఎన్నికలు చెల్లవనీ అధిష్ఠానవర్గం తీర్పు నివ్వకపోవడమనీ, ఆ పందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిపట్ల పార్టీలోని మెజారిటీ సభ్యులకు విశ్వాసం లేదనీ రజులు చేయవచ్చునని అనుకొంటున్నారు.

సంజీవయ్య బాగా ప్రయత్నం చేసినా అధిష్ఠానవర్గం బహిరంగంగా ప్రదేశ్ శాసనసభా పార్టీ వ్యవహారాల్లో కలుగజేసుకొనడానికి యిష్టపడకపోవచ్చునని కొందరంటున్నారు. ఇంకా ఆ పనికిరుల్లో బహిరంగంగానే పార్టీ నాయకులపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రదేశ్ పెట్టాలనే నిర్ణయానికి తీరహస్య మంతనాల పందర్భంలో వచ్చినట్లు తెలుస్తోంది.

అందువలన రామచంద్రారెడ్డిమంత్రివర్గంలో వున్నమంచిని అనుకూల అనుకూలకు తగిన సలహాలు యిస్తవలసిందిగా కోరారని కూడా తెలిసింది.

శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యవర్గం ఎన్నికలు ప్రజాతంత్రయుతంగా జరుగలేదని ఫిర్యాదు చేసినవారిలో రామచంద్రారెడ్డి అనుచరులు కూడా కొంతమంది వున్నట్లు తెలుస్తోంది.

ఇది యిలా వుండగా, శ్రీ సంజీవరెడ్డిని కేంద్రంలో మంత్రి పదవికి అంగీకరించవలసిందిగా అధిష్ఠాన వర్గం నుండి సూచన వచ్చినట్లు రాజకీయ వర్గాలలో అనుకొంటున్నారు. కేంద్రానికి రావడానికి యిష్టపడితే ఆయనకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ అప్పజెప్పబడుతుందనికూడా సూచన ప్రాయంగా ఆయనకు చెప్పినట్లుకూడ తెలుస్తోంది. అయితే తన సూచన పై సంజీవరెడ్డి అభిప్రాయమేమిటో యింకా తెలియడంలేదు. అయితే తన తరవాత వుండాల్సిన ఆంధ్ర ముఖ్యమంత్రిని తాను సూచించిన వ్యక్తి అంగీకరించే పక్షంలో ఆయన కేంద్రానికి వెళ్ళడానికి యిష్టపడవచ్చునని అంటున్నారు. శ్రీ చావన్ విషయంలో ఆచరణలో యిదే జరిగింది.

వచ్చేనెల్లో జరగబోయే ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయాల్లో జరిగే మలుపులనుబట్టి పరిస్థితి మరింత స్పష్టం కావచ్చు. ఎందుకలనంటే పరిస్థితులు ఏ రూపం తీసుకుంటాయో కోస్తాం ఇప్పుడే చెప్పడం ఎంతైనా కష్టంగానే వుంది.

ప్రస్తుత కాంగ్రెసు శాసన సభ్యులు, విధానాలనుగాక ప్రధానంగా వ్యక్తుల పట్ల విధేయతను కలిగి వుండటంవలన పరిస్థితులు ఎలా మారగలవో చెప్పడం కష్టంగా వుంది.

అంజుమాన్ ఇస్లామియా సంస్థల ఎన్నికల వాయిదా

గుంటూరు, ఏప్రిల్ 22

నిన్న జరిగిన అంజుమాన్ ఇస్లామియా ముస్లిం సంస్థ ఎన్నికలు వాయిదా పడ్డాయి. అసలు తమ ఎన్నిక 20 రోజుల క్రితమే జరిగి ఉండవలసింది. కాని అప్పుడు ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఎన్నికలు నిన్నటికి వాయిదా వేశారు. 144 వ సెక్షనుకూడా అమలులోఉంది. తీరా నిన్న ఎన్నికలు జరగకుండా ఒక పక్షంవారు స్టే ఆర్డరు తెచ్చాయి. (వి. వి.)

హైదరాబాద్, ఏప్రిల్ 19

శ్రీ ఎస్. టి. పి. వి. కృష్ణమాచార్యులు, శాసన మండలి సభ్యులు రామకృష్ణయ్య, డి. వి. సుబ్బారావు, పి. వి. డి. రాఘవాచారి, డి. శ్రీరామమూర్తిగార్లు ఏప్రిల్ మొదలున్న రాష్ట్రవిద్యామంత్రికి మెమోరాండం సమర్పించారు.

నరసరావుపేట ఆముదం కంపెనీ లాకౌట్

చట్టవిరుద్ధమని కార్మికనాయకుని ప్రకటన

నరసరావుపేట, ఏప్రిల్ 22

నరసారావుపేట ఆముదం కంపెనీ కార్మికులకు, యజమానులకు మధ్య ఏర్పడిన వివాదంలో ఆర్. డి. ఓ. జోక్యం కల్పించుకొని యీ క్రింది నిర్ణయాలు చేశారు. రోజుకి 8 గంటల పని విధానం అమలు పరచాలి. నూతనంగా కార్మికులకు రోజుకి 8 రూపాయలు, ఆముదం గింజలను విసరే కార్మికులకు రోజుకి 3 రూపాయలు యివ్వటానికి యజమానులు అంగీకరించారు.

మిగిలిన కోర్కెలను తేలుకు ఆఫీసర్ పరిష్కరిస్తాడు.

11 ఫ్యాక్టరీల యజమానులు, కార్మికుల తరపున ఫ్యాక్టరీ కార్మిక సంఘ అధ్యక్షులు పోలూరి బ్రహ్మానందం ఒప్పందంమీద సంతకాలు చేశారు.

ఈ రోజు ఉదయం కార్మికులు పని చేసేందుకు ఫ్యాక్టరీలకు వెళ్ళారు. కాని ఆ ఒప్పందాన్ని యజమానులు ఉల్లంఘించి లాకౌట్ ప్రకటించారు.

లాకౌట్ చట్టవిరుద్ధమని కార్మికుల తరపున శ్రీ బ్రహ్మానందం లేబరు ఆఫీసర్‌కు, లేబర్ కమిషనర్‌కు, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్‌కు టెలిగ్రాములు ఇచ్చారు.

జాతీయ రక్షణనిధి వినిమయం

రాజ్యసభలో శ్రీ చవన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

జాతీయ రక్షణనిధి నిరాటంకంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రు. 19 కోట్ల రూపాయల సైనిక సామగ్రిని కొనుగోలు చేస్తామని రాజ్యసభలో నేడు రక్షణ శాఖామంత్రి తెలియజేశారు.

ఇంతవరకు రు. 8 కోట్ల విలువగల సైనిక సామగ్రిని కొనుగోలు చేశామని ఆయన శ్రీ రాజాం జైపూరియా ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పత్రికా సలహాసంఘం ఏర్పాటుధోరణికి నిరసన

విజయవాడ, ఏప్రిల్ 21

పత్రికా సలహా సంఘాన్ని ఏర్పాటు చేయటంలో కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ కేశవాడి గోపాలరెడ్డి అవలంబించిన వైఖరి, ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల మహాసభ తన తీవ్ర నిరసన తెలియచేసింది.

ప్రెస్ కౌన్సిల్ నూతన ప్రకారం, పత్రికా సలహా సంఘాలను ఏర్పాటు చేయాలని వివిధ రాష్ట్రాల పాత్రికేయుల సంఘాలు చాలా కాలంనుండి ఆందోళన చేస్తున్నాయి. ఈ సలహా సంఘాన్ని ఏర్పాటు చేసేముందు దానిలో పాత్రికేయులకు, పంపాదకులకు, సమాన ప్రాతినిధ్యం ఇస్తామని చెప్పారు. కాని దురదృష్టవశాత్తు మంత్రి తన మాటకు కట్టుబడివుండక, పాత్రికేయుల ప్రాముఖ్య అధిష్ఠానికి వ్యతిరేకంగా వ్యవహరించారు.

కేంద్ర ప్రభుత్వం కంటే ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేసి అందులో పాత్రికేయులకు తగు ప్రాతినిధ్యం ఇవ్వవలసిందిగా మహాసభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్య

ప్రతిష్టంభన తొలగింపుకు ప్రయత్నాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 28

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంప్రతింపుల్లోఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి గాను కొత్త సంప్రతింపులను ప్రారంభించవలసిందిగా కోరుతూ మాస్కోలో అమెరికా రాయబారి ఫాయ్ కొహ్లర్, బ్రిటిషు రాయబారి హంఫ్రీ ట్రెవెలియన్ సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌ను లేఖలు కుంటారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి అవలంబించవలసిన వైఖరిపై బ్రిటిషు ప్రధాని మాక్మిలన్, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ఎప్పటికప్పుడు సంప్రతించుకుంటున్నారని ఈ వర్గాలు తెలియచేశాయి.

సోవియట్ యూనియన్ అంగీకరిస్తే, ఈ సమస్య పై విదేశాంగ మంత్రుల సమావేశం జరగవచ్చు. ఈ సమావేశం అభివృద్ధిని సాధిస్తే, శిఖరాగ్ర సమావేశంకూడా జరగవచ్చు. కాని, యూడు దేశాల ప్రభుత్వాధినేతల సమావేశం జరిగే అవకాశం అంతగా లేదు.

ఆయన శిఖరాగ్ర సమావేశానికి అంగీకరించేముందు, అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యపై సంప్రతింపులు జయప్రదమయ్యే అవకాశం కన్నెడీకి ఖచ్చితంగా కన్పించాలని ఆర్థవర్గాలన్నాయి. కాని పరిస్థితులుబట్టి అట్టి సమావేశం తప్పనిసరి అయితే,అమెరికా అందుకు సిద్ధపడుతుందని ఆవర్గాలు చెప్పాయి.

సంప్రతింపులను పునః ప్రారంభించడానికి బ్రిటను చొరవ తీసుకుంటున్నది.

కెన్నెడీ ప్రభుత్వంలో ఈ విషయమై కొన్ని అభిప్రాయభేదాలున్నప్పటికీ, సంప్రతింపులు కొనసాగించడానికి అమెరికా అంగీకరించిన్నట్లు ఆ వర్గాలంటున్నాయి.

అణ్వస్త్ర పరీక్షలనిషేధం ఒప్పందం గుండా, బ్రిటను అమెరికా ఎట్టి కొత్త ప్రతిపాదనను చేయలేదు.

అమెరికా ప్రతినిధి ఆరోపణ

సోవియట్ రష్యా సత్వర అణ్వస్త్ర పరీక్ష నిషేధపు టాప్పందాన్ని కిమ్మనడంలేదని శ్రీ వా సంప్రతింపుల్లో తేలిపోయిందని అమెరికా నిరాయుధీకరణ విభాగానికి అధిపతి విలియం ఫాస్టర్ ఆరోపించారు.

ఈ సమస్యపై సంప్రతింపుల పునః ప్రారంభంతర్వాత గత సంవత్సరం సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్, ఇప్పటికైనా వైఖరికి స్వస్తి పలికేడానికి సిద్ధమని, దీనికి వైఖరి - సోవియట్ రష్యా వివాదం ఒక కారణమని ఆయన పేర్కొన్నారు.

వాషింగ్టన్, మాస్కోలకు మధ్య పరస్పర టెలిఫోను ఏర్పాటుగురించి రష్యావారితో చర్చించడానికి అమెరికా వారు రాజీ యే రెండువారాల్లో తెలియజేయగలరని ఆయన అన్నారు.

కొత్తరకం బ్రేకర్ల ఉత్పత్తి

భోపాల్ భారీ విద్యుత్ ఫాక్టరీలో

భోపాల్, ఏప్రిల్ 20

దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేకించి సరఫరా 11 కే లో వాట్ల బ్రేకర్లను వ్యాపార స్థాయిలో ఉత్పత్తి చేయడం, ఇక్కడ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో ప్రారంభమయ్యింది.

ఫ్యాక్టరీలోని స్విచ్‌గేర్ డిపార్టుమెంటు ఇప్పటికే ఇటువంటి బ్రేకర్లు 186 ఉత్పత్తిచేసింది. వీటిలో నుండి ఘుమాను ఒకవంద, పంజాబు, పశ్చిమ బెంగాలు ఎలక్ట్రిసిటీ బోర్డులకు, మద్రాసు ఎలక్ట్రిసిటీ వర్క్సు వారికి పంపించాయి.

ఇప్పుడు మధ్యప్రదేశంలో లభ్యమయ్యే నుండి 11 కిలోవాట్ల బ్రేకర్లకంటే ఈ బ్రేకర్లు చవకగా వున్నాయి. వాటి నిర్మాణం సులభంగా వున్నది. నిర్వహణ ఖర్చు చవకగా వుంటుంది. స్థంభాలపై పెట్టేటందుకు అనువుగా తయారుచేశారు.

ఈ బ్రేకర్లకు వున్న ప్రత్యేక లక్షణము ఏమిటంటే, లైనులోవున్న లోపాలను, మరాడు సార్లవరకు అప్రేటర్‌తో నిమిత్తంలేకుండా తనంతట తాము సరిచేసుకొని గలుగుతాయి.

మంత్రులపై ఆరోపణల గురించిన నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

కొంతమంది కేంద్ర మంత్రులను గురించి వచ్చిన ఆరోపణలపై అటార్నీ జనరల్ నివేదిక ఈ నెలాఖరుకు అందుతుందని కుంటున్నామని ప్రధాన మంత్రి నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో అన్నట్లు తెలుస్తున్నది.

ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ ఈ సమాచారాన్ని తెల్లడించారు.

జోర్డాన్‌లో అరెస్టులు

ఇటీవలి నాజర్ అనుకూల ప్రదర్శనల సందర్భంలో

కెయిరో, ఏప్రిల్ 28

జోర్డాన్‌లో మాజీ ప్రధాని శ్రీ ఫాయ్ మంత్రివర్గానికి చెందిన పదకొండుమందిని అరెస్టు చేశారని, జోర్డాన్‌కు చెందిన కెయిరో నగర భాగంలో, సమ్మేళనమున వారివలన తెలుస్తుంది. జోర్డాన్‌లో యిటీవల జరిగిన నాజర్ అనుకూల ప్రదర్శనలను పురస్కరించుకొని ప్రోత్సహించారని, మరి కొన్ని చోటులు రిపై మోపారు.

జెరూసలెంలోని పాలస్తీనా కాంటీకోటలు శిబిరంలో జరిగినప్రదర్శనలపై కాల్పులు జరిగాయని ఇక్కడికి వార్తలందాయి.

జోర్డాన్‌లో ఇటీవల జరిగిన ప్రదర్శనల సందర్భంలో 150 మంది విద్యార్థులను అరెస్టు చేశారు, వారిపై దాదాపు కేసులు పెడతారని తెలుస్తుంది.

నదీజలాల సమస్యపై మహారాష్ట్ర అఖిలపక్ష సదస్సు

మే ఆఖరివారంలో

పూనా, ఏప్రిల్ 26

మహారాష్ట్రకు కృష్ణా నదీ జలాల కేటాయింపును గురించి చర్చించేటందుకు మే ఆఖరి వారంలో కొల్హాపూర్‌లో దక్కన్ అగ్రికల్చరల్ అసోసియేషన్ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

ఈ సమస్యను చర్చించడానికి ఇటీవల అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని రాష్ట్ర కాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ యశ్వంతరావు చవాన్, వి. వి. గోగాటే ఏర్పాటు చేశారు. కాని ఆహ్వానించబడినప్పటికీ జనసంఘం, పి. యస్. పి. కాంగ్రెసు పక్షాలు ఈ సమావేశానికి హాజరు కాలేదు.

నీటి పంపకం సమస్య పై సమావేశాన్ని ఏర్పాటు చేయటంకు కార్యవర్గాన్ని, ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ కార్యవర్గం నేటి సాయంత్రం సమావేశమైంది.

స్వర్ణకారులకు మ. ప్ర. ప్రభుత్వ సహాయం

బంగారం కంట్రోలు నిబంధనల వల్ల నిరుద్యోగులయి, ఇబ్బందులకు గురవుతున్న స్వర్ణకారులకు, ఆర్థికంగా సహాయం చేసేందుకు, వారికి ఉద్యోగాలు కల్పించే నిమిత్తం ప్రత్యేక పథకములు ఏర్పాటు చేసేందుకు 50 లక్షల రూపాయలు అప్పు ఇవ్వదలచిందిగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ఈ విషయాన్ని రాష్ట్ర కార్మిక మంత్రి నిన్న స్వర్ణకారుల ప్రతినిధులకు తెలియజేశారు.

నిరుద్యోగులయిన ప్రతిస్వర్ణకారునికి రు 800 వరకు అప్పుగా ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు.

పశ్చిమ జర్మనీకి కొత్త ప్రధాని: అడివోవర్ స్థానే ఎర్హార్డ్

బాన్, ఏప్రిల్ 28

పశ్చిమ జర్మనీ ప్రధానిగా అడివోవర్ పదవి విరమణ చేసిన తర్వాత, ఆయన స్థానానికి లుడ్విగ్ ఎర్హార్డ్‌ను క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ పార్లమెంటు సభ్యులు శ్రద్ధానిగా ఎన్నుకున్నట్టు పశ్చిమ జర్మనీ వార్తా సంస్థ ప్రకటించింది.

లుడ్విగ్ ఎర్హార్డ్ ప్రస్తుతం ఆర్థిక మంత్రిగా వున్నాడు. ఆయన వయస్సు 66 సంవత్సరాలు.

ఈ ఆరు రాలు కాలంలో తాను పదవినుండి విరమించదలచుకున్నట్లు అడివోవర్ ప్రకటించాడు. తత్ఫలితంగా ఈ ఎన్నిక జరిగింది.

అడివోవర్, ఎర్హార్డుకు వ్యతిరేకించడం ఫలితంగా, అడివోవర్ తర్వాత ఎరను ప్రధానిగా ఉంచాలన్న సభ్యులపై కి నెలలు కష్టపట్టుల జరిగాయి.

విదేశాంగమంత్రి గెర్‌హార్డ్ స్కోయ్‌ర్ ప్రధాని పదవికి ప్రయత్నించి, చివరి నిమిషంలో, ఎర్హార్డుకు బలపరిచాడు.

ఎర్హార్డుకు అనుకూలంగా 159, వ్యతిరేకంగా 41 వోట్లు వచ్చాయి.

ఎర్హార్డ్ 1949 నుండి ఆర్థిక మంత్రిగా వున్నాడు.

శ్రీ రామాటాకీస్ నుండి పి.ఎఫ్. సేకరణపై ఇంజెంక్షన్

విజయవాడ, ఏప్రిల్ 24

శ్రీరామాటాకీస్ అధికారులనుండి ఎంప్లాయీస్ ప్రావిడెంటు ఫండు చట్ట నిబంధనలక్రింద ఎటువంటి నిధి వసూలు జేయకూడదని, విజయవాడలోని ఒక అడిషనల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టువారు ఇంజంక్షన్ యిచ్చారు.

1962 లో నిర్మించిన భారతి దిలన చిత్రాలలో గౌతమి ప్రొడక్షన్సు వారిచే నిర్మింపబడిన "మహామంత్రి తిమ్మరుసు" చిత్రానికి ప్రాంతీయస్థాయిలో రజత పతకం పొందే గౌరవం దక్కింది.

ఈ నెల 20 వ తేదీన న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, "మహామంత్రి తిమ్మరుసు" చిత్రానికి దర్శకులైన శ్రీ ఎన్. రామబ్రహ్మంగారికి రజత పతకాన్ని బహూకరిస్తున్నప్పటి చిత్రం.

బీహార్ లోని భూదాన ఉద్యమ బండారం

ఆచరణలో జరిగినదానిని చూసి కార్యకర్తలు నిరుత్సాహపడుతున్న వైనం

పాట్నా, ఏప్రిల్ 28

భూదాన ఉద్యమ సందర్భంలో బీహార్ సర్వోదయ మండలి ద్వారా భూమిని పొందిన ఒకలక్షా 60 వేల కుటుంబాలలో చాలవరకు కేవలం భూములుండి తొలగించబడ్డాయి.

ఇలా పెద్దఎత్తున భూములుండి రైతులు తొలగించబడటంపట్ల సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ కూడా ఆందోళన తెలిపారు.

భూదానం పొందిన కుటుంబాలకు తిరిగి ఆ భూములు యిప్పించేందుకు బీహార్ సర్వోదయ మండలివారు "చేసుకోళ్ళ వ్యతిరేక పక్షం" తప్పని సరిగా జరపవలసి వచ్చింది.

అయితే ఈ ఆందోళన ఉద్యమ ఫలితాలు అంత ప్రోత్సాహకరంగా లేవని భూదాన వర్గాలద్వారా తెలియవస్తోంది. సర్వోదయ కార్యకర్తలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి వచ్చారు. కాని పెద్దగా ఫలితం లేకపోయింది.

బీహార్‌లోని భూదానసమితి దానం క్రింద 24 లక్షల యకరాలను సంపాదించింది. అయితే యింతకన్నా అందులోనుండి కొద్దిమంది లక్షల యకరాలు మాత్రమే పంచిపెట్టబడినాయి. ఈ 24 లక్షల యకరాల్లో సగం మాత్రమే పంచిపెట్టడానికి వీలైనభూమివున్నదని భూదానసమితి వారు తెలియపరుస్తున్నారు. తతిత్యాదికొండలలోనూ, అడవులలోనూ,ఇతర ప్రదేశాలలోనూ నిండివుంది. ఆ మిగిలిన 12 లక్షల యకరాలలోనూ ఆసు లక్షలకరకూ పంచిపెట్టేటి పనికిరాదు. ఎందుకనుకంటే ఆ భూములు అసలు ఎక్కడున్నాయో తెలియడమే కష్టంగా వుంది

ఇంత పంపిణీకి మిగిలివున్న ఆసు లక్షల యకరాలలోనూ గత పదిసంవత్సరాల కాలంలోనూ రెండున్నర లక్షల యకరాలను మాత్రమే పంచారు.

"క్రేయద్వారా విప్లవం" సాధించడానికి బీహార్‌లో దక్కట్టిక్పుషి జరిగిందని, ఇన్నిలక్షలయకరాల భూదానంగా వచ్చినందువలన ఆచార్యవినోబాభావేకంతగానో మెచ్చుకున్నారు. కాని ఆచరణలో జరిగినదానినిచూసి బీహార్‌లోని భూదాన కార్యకర్తలు ఎంతగానో నిరుత్సాహపడుతున్నారు.

చైనా అధీనంలో ఇంకా 2938 మంది యుద్ధ ఖైదీలు

నైరోబీ, ఏప్రిల్ 28

నైరోబీ తమ అధీనంలోవున్న భారతీయ యుద్ధఖైదీలను 2765 మందిని యింతవరకు విడుదల చేశారని, ఇంకా 2938 మంది విడుదల కావలసి వున్నారనీ, రక్షణమంత్రి నేడు రాజ్యసభలో చెల్లడించారు.

మరొకవైపు ప్రశ్నకు సమాధానంగా ఆయన ఖైదీల పట్ల చైనా అధికారులు ప్రదర్శనమంచిన సమాచారం ప్రజాక్షేమం దృష్ట్యా చెల్లడించడానికి వీల్లేదని అన్నారు.

చైనావారు తమకు ఖైదీలుగా చిక్కిన చైనాదాడికారులను విడుదల చేయ నిరాకరిస్తున్నారనే వార్త సరికాదని రక్షణ వుత్పత్తులశాఖ మంత్రి శ్రీ కొత్త రాఘురామయ్య మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఇంతవరకు యిరువైపు అధికారులు విడుదల చేయబడ్డారన్నారు.

ఆదేశాలను పాటించని ప్రభుత్వ ప్రతినిధివర్గం

లోకసభలో విద్యాశాఖమంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

పశ్చిమ ఆఫ్రికా రిపబ్లిక్‌లోని పురాతన దేవాలయాలను కాపాడేందుకు జరిగిన యునెస్కో సమావేశంలో భారత ప్రతినిధివర్గం, ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటు చేసిందన్న విషయం నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి డా. కె. యల్. శ్రీమాలి చెల్లడించారు.

ఈ ప్రతినిధివర్గానికి రాజకీయమాజీ అమృతకౌర్ నాయకురాలు ప్రతినిధి వర్గ ప్రవర్తనపట్ల భారత ప్రభుత్వం తమ అసమ్మతిని రాజకీయమాజీ అమృతకౌర్‌కు తెలియజేశారని డా. శ్రీమాలి అన్నారు.

యునెస్కో సభలో తీర్మానాన్ని బలపరచవలసిందిగా రాజకీయమాజీ అమృతకౌర్‌ను ఆదేశించామని, అయినా ఆమె ఓటింగులో పాల్గొనలేదు శ్రీమతి హెచ్. పి. కౌర్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఆమెనుండి వీడయినా సంతాయిషీ కోరారా అని శ్రీ జాన్ పాయ్ ప్రశ్నించారు.

ఆలీసాబ్రీ, తాను జరిపిన సంభాషణల పరస్పర అవగాహనకు ఎంతో తోడ్పడ్డాయని, ఆయనకు ఎంతో ప్రభావాన్ని కల్గజేసిందని చౌ-ఎన్-లై అన్నారు.

ఉభయ దేశాలమధ్య గాఢ స్నేహానికి, సహ పంజరంధాలకు, వలప్రదమైన సహకారానికి తన ప్రయత్నం తోడ్పడుతుందని ఆలీసాబ్రీ అన్నారు.

ఆలీసాబ్రీ, తాను జరిపిన సంభాషణల పరస్పర అవగాహనకు ఎంతో తోడ్పడ్డాయని, ఆయనకు ఎంతో ప్రభావాన్ని కల్గజేసిందని చౌ-ఎన్-లై అన్నారు.

తన గౌరవార్థం జరిగిన బహిరంగ సభలో ఆలీసాబ్రీ మాట్లాడుతూ వీర్యవంతమైన నూతన విశ్వఆరబ్ రిపబ్లిక్ చారిత్రాత్మక మైనఘటన అని అన్నారు.

చౌ ఎన్ లై

(1 వ పేజీ తరువాయి)

రిందలేదు. అది ఆసు స్నేహ ఆసియా-ఆఫ్రికా దేశాల ఉద్దేశానికికూడ వ్యతిరేకం.

తాను, ఆలీసాబ్రీ సరిహద్దు వివాదానికి సంబంధించిన అన్ని విషయాలను చర్చించామని, ఆసియా - ఆఫ్రికా సంఘీభావాన్ని పటిష్టం చేయాలనే దానికి దర్పణంలో ప్రాముఖ్యత యిచ్చామని చౌ-ఎన్ లై అన్నాడు.

నిన్న, నేడు సంభాషణలు స్నేహపూర్వకంగాను, నిర్మొహమాటంగాను జరిగాయని కూడ చౌ-ఎన్-లై అన్నారు.

సంభాషణల వివరాలు తెలియకపోయినప్పటికీ, సరిహద్దు వివాదానికి సంబంధించిన చైనా విదానంలో ఆలీసాబ్రీ మార్పుతీసుకురాలేకపోయారని దౌత్య పరిశీలకులు అంటున్నారు.

విశ్వ ఆరబ్ రిపబ్లిక్ పందర్శించకలిందిగా ఆలీసాబ్రీ తన ప్రసంగంలో చౌ ఎన్ లైని ఆహ్వానించారు. చౌ ఎన్ లై నుండి ఏ సమాధానం రాలేదు.

ఏర్పడనున్న నూతన విశ్వ ఆరబ్ రిపబ్లిక్ విషయమైకూడ చౌ ఎన్ లై ఏవిధంగాను ప్రస్తావించలేదు. ఈ విషయమై కైరో నుండి ఒక లేఖను చౌ-ఎన్-లైకి, ఆలీసాబ్రీ అందచేశారని తెలుస్తోంది.

తన గౌరవార్థం జరిగిన బహిరంగ సభలో ఆలీసాబ్రీ మాట్లాడుతూ వీర్యవంతమైన నూతన విశ్వఆరబ్ రిపబ్లిక్ చారిత్రాత్మకమైనఘటన అని అన్నారు.

విజయవాడ విశేషాలు

పండిత పరిషత్సభ

విజయవాడ, ఏప్రిల్ 24

విజయవాడ పండిత పరిషత్తును రాష్ట్ర పరిషత్తుకు అనుబంధించుటకు అంగీకరిస్తూ, రాష్ట్ర పండిత పరిషత్ అధ్యక్షులు శ్రీ చిలుకల సుబ్బారావుగారు అధ్యక్షతన యిటీవల హిందూ హైస్కూలులో జరిగిన ప్రాంతీయోపాధ్యాయ పండితుల సమావేశంలో తీర్మానించారు.

ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు;

అధ్యక్షులు: శ్రీ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి, కార్యదర్శి: శ్రీ కెంపటి లక్ష్మీనారాయణశాస్త్రి, మరో కొందరు సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

సీతన్నపేట బహిరంగసభ

విజయవాడలోని సీతన్నపేట యువజన సంఘం 15 వ వార్షికోత్సవం యీ నెల 27 వ జరుగుతుంది. ఉదయం 8 గంటలకు పతినిధుల సమావేశం ప్రారంభమౌతుంది. సాయంత్రం 8 గంటలకు సీతన్నపేట రైలుగేటువద్ద బహిరంగసభ జరుగుతుంది. బహిరంగసభకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. పోతిరాజు ఎం. ఎల్. ఏ. గారు ప్రసంగిస్తారు. సభానంతరం "ఈరోజు బ్రాకెట్", "టాట్ జోకర్" నాటికలను పీపుల్సు అకాడమీవారు ప్రదర్శిస్తారు. (వి. వి.)

రజకులకు వృత్తి సౌకర్యాలు

తెనాలి, ఏప్రిల్ 19

గుంటూరుజిల్లా రజక మహాసభ ఏప్రిల్ 14 వ తేదీన శ్రీ పుప్పిరెట్ల బాలేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు సభకు వచ్చారు. రజకుల పెడుకొంటున్న పలు సమస్యలు చర్చించారు. వారికి వృత్తి సౌకర్యాలు కలిగించాలని తీర్మానించారు. శ్రీ గరికిపాటి హనుమంతరావు అధ్యక్షులుగా, శ్రీ లంకపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శిగా జిల్లా సంఘానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. బహిరంగసభ జరిగింది.

మర్రిపాడిలో వడగండ్లవాన: 200 ఎకరాల పైరునష్టం

యడవల్లి, ఏప్రిల్ 22

నెల్లూరుజిల్లా కావలి తాలూకా మర్రిపాడు గ్రామంలో ఈ నెల 18 న కాల్గంటలపాటు కురిసిన వడగండ్ల వానవలితంగా, కోతకు సిద్ధమైయున్న చెరువు క్రింది 200 ఎకరాల పరిపైరు నష్టపడింది.

డాక్టర్‌గానుండండి

ఇంటివద్ద పోస్టుద్వారా హోమియో చదివి గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజి డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము వివరములకు:

INDIAN HOMOEOPATHIC COLLEGE
(VA) JULLUNDUR CITY

పాలసీపోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్టణం వారిచే మమ్మనేని రాఘవయ్యగార్కి జారీ చేయబడిన పాలసీ నెం. 12817250 పోయినది. ఈ రోజు మొదలు నెల రోజులలోగా మాకెలాంటి అభ్యంతరములుగాని వో తిరిగి దూ